


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## అనంతపురం
## శ్రీ సత్యసాయి

గురువారం, 19 ఫిబ్రవరి 2026

పేజీలు 14


తన్నుకున్న అధికారులు !!

నిబంధనలకు పాతర..

ఇష్టానుసారమైన వ్యవహారమే కారణమని ఆరోపణలు

నోరు మెదపని అధికార యంత్రాంగం

# ఆసుపత్రి ఫార్మసీలో డిష్యుం డిష్యుం




నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని ఫార్మసీ ప్రధాన కార్యాలయం లో బుధవారం ఉదయం ఉన్నత అధికారులు ఒకరిపై ఒకరు డిశుం డిశుంతో తన్నుకున్నట్లుగా విశ్వసనీయ వర్గాల ద్వారా తీవ్రమైన ఆరోపణలు వెలువెత్తుతున్నా యి. నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి కనీస అవగాహన లేకుండా ఇష్టానుసారమైన వ్యవహారమే ఎందుకు ప్రధాన కారణం అంటూ తీవ్రమైన ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుంచి ఈ వ్యవహారం తీవ్ర దుమారంగా మారిన నేపథ్యంలో బుధవారం ఉదయం ప్రధాన ఫార్మసీ కార్యాలయంలో ఇద్దరు ఉన్నతాధికారుల మధ్య తీవ్రమైన దూషణలతో వ్యవహారం రచ్చకెక్కింది. ఇక్కడి ఉన్నతాధికారులకు ఎలాంటి పర్యవేక్షణ కనీస బాధ్యత లేకపోవడంతో కిందిస్థాయి ఉద్యోగులు సిబ్బంది వారి మాట వినే దౌర్భాగ్యం లేకుండా పోయింది. రోగుల బాధలనే పట్టించుకోని ఇక్కడి అధికార యంత్రాంగం దౌర్భాగ్యానికి అర్థం కాని ఉన్నతాధికారి బాధ్యత లేని ఉన్నతాధికారుల వ్యవహారమే ఇందుకు ప్రధాన కారణమని విమర్శిస్తున్నారు. కనీసం పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసిన సదరు అధికారులు ప్రభుత్వ సొమ్ముతో తమ కార్యాలయాలను అందంగా

### అధికారుల పర్యవేక్షణ కరువు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలను పరిశీలించాల్సి ఉండగా సదరు అధికారులు కేవలం తమ కార్యాలయాలకే పరిమితం అవుతుండడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయింది. కేవలం ఒక విభాగానికి మాత్రమే పర్యవేక్షణ చేస్తూ కాలాన్ని వెలగక్కుతున్నారంటూ విమర్శిస్తున్నారు. దీని ద్వారా పూర్తిగా పట్టు కోల్పోయి ఆసుపత్రి వ్యవహారం రచ్చకెక్కి రోడ్డున పడింది. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నారు.

03

శ్రోత్రియ భూముల రైతులకు

# పాసు పుస్తకాలు మంజూరు చేయండి..

ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని ఓబుల దేవర చెరువు మండలం లోని తంగేడుగుంట పంచాయతీలో వున్న శోత్రీయ భూములకుపట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అసెంబ్లీలో విన్నవించారు. అమరావతిలో జరుగుతున్న శాసనసభ సమా వేశాల సందర్భంగా బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ఓబుల దేవర చెరువు మండలంలోని తంగేడు గుంట శోత్రీయ భూముల సమస్యలపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. సుమా రు 150 సంవత్సరాల క్రితం నుంచి ఈ భూముల్లో రైతులు వ్యవసాయం చేసుకుని వీటిపై ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వీరికి పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సబ్సిడీ వ్యవసాయ పరికరాలు, పంట రుణాలు, క్రాఫ్ ఇన్సూరెన్స్ ,పంటల బీమా, విత్తన రాయితీలు వీరికి అందకుండా



శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర


02

వోల్టేజ్ సమస్యల పరిష్కారంపై

# అధికారులు దృష్టిసారించాలి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల లో వోల్టేజ్ సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలో జిల్లాలోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు సూపరెండింటింగ్ ఇంజనీర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రైతులకు కొత్త వ్యవసాయ కనెక్షన్ కోసం ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పిజిఆర్ఎస్ ఫిర్యాదులు, నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం పురోగతిపై చర్చించారు. వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు నిర్వహించి, అధిక లోడ్ ఉన్న ఫీడర్లు,

02



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్..

# బేరం కుదిరింది..!!



గంటలోనే మరి ఏం జరిగిందో..?

అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకం...

మామూలు ముట్టలేదని స్థానిక ప్రజాప్రతినిధి అలక...

హుటాహుటిన చేరుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..

పనులు నిలిపివేత.. ఏరియా సీజ్..

గంటలోనే యదేచ్ఛగా పనులు..

ఎవరి ఫోన్ వచ్చిందో చెప్పుకోండి చూద్దాం.. ఆసక్తిగల ఆధారాలతో పాఠకుల ముందుకు మరో కథనం..

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**

అనంతపురం నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు తీవ్ర విమర్శల పాలవుతోంది. అనంత నగరంలోని నీలిమ థియేటర్ సమీపాన ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లార్ పనులు ప్రారంభించారు. సెల్లార్ కోసం 10 అడుగుల లోతు తొవ్వడంతో పాటు బెడ్డింగ్ వేసి మిగిలిన పనులను ప్రారంభించేందుకు సమాయత్తం అవుతుండగా.. స్థానికంగా ఉన్న ఓ ప్రజా ప్రతినిధికి మామూళ్లు ముట్టలేదని వారిపైకి టౌన్ ప్లానింగ్ అధికారులను ఉసగోలిపినట్లు తెలిసింది. సదరు ప్రజా ప్రతినిధి సమాచారం ఇవ్వడం

మిగతా 4లో

హాస్టల్ వర్కర్ల పోస్టుల భర్తీలో

# పారదర్శకతకు తిలోదకాలు?

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఖాళీ వర్కర్ల పోస్టులు ఏజెన్సీ ద్వారా భర్తీలో... పారదర్శకతకు తిలోదకాలు ఇస్తూ.. ప్రజా ప్రతినిధుల లేఖలు, కాసులు ఇచ్చినవారికి.. పెద్ద ఎత్తున పోస్టులు కట్టబెడుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో హాస్టల్లో .. ఖాళీ పారిశుద్ధ్య కార్మికుల పోస్టులు.. ఓ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా జిల్లాలోని అన్ని హాస్టళ్లకు ఔట్సోర్సింగ్ పద్ధతిలో.. భర్తీకి చర్యలు సిద్ధమైంది. ఇప్పటికే జాబితా సిద్ధమైనట్లు కూడా.. విశ్వసనీయ సమాచారం.

02




## మొక్కజొన్న పంటకు నిప్పంటించిన దుండగులు

**ఎకరా పూర్తిగా దగ్ధమై 70 వేలు నష్టం వాటిల్లినట్లు రైతు తిమ్మారెడ్డి ఆవేదన**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఓ రైతు పంట నేల మీద బుగ్గ లాంటిదే అన్నట్టుగా ఆ సామెత ఆ రైతుకే వర్తిస్తుందీ అనడంలో సందేహం ఏమి లేదు.. మండలంలోని కాదలూరు పొలం లో ని నెంబర్ 261, సర్వే నంబర్లు రైతు తిమ్మారెడ్డి తనకున్న 7:30 ఎకరాలలో మొక్కజొన్న పంటను పెట్టారు.. అయితే గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్నకు నిప్పంటించడంతో అగ్నికి అహుతే అవడంతో ఎకరా మొక్కజొన్న నష్టం వాటిల్లినట్లు రైతు తిమ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు.. ఎకరా రూ.. 60 వేల నుంచి 70000 వరకు నష్టం వాటిలినట్లు రైతు వాపోయారు... ప్రభుత్వ ఆదుకోవాలంటూ రైతు తిమ్మారెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు...

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : ఏవో వెంకట కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి రైతు.. సమీప రైతు భరోసా కేంద్రానికి వెళ్లి.. విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య ను తమ సెల్ ఫోన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో వెంకట్ కుమార్ రైతులను సూచించారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం పూలకుంట , చియ్యేడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈవో వెంకట్ కుమార్ రైతు భరోస కేంద్రంలో రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ప్రతి రైతు ఇన్స్టాల్ చేసుకోవాలని తెలిపారు. యూబారైజెషన్ కిసాన్ డ్రోన్ యాప్ కూడా ప్రతి రైతు మీ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు రబీ సీజన్ లో సాగుచేసిన పంటను క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కింద అలాట్మెంట్ చేసిన ప్రతి రైతు సేవా కేంద్రం నుంచి మట్టి నమూనాలు సేకరించి తిరగ పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు బ్యాళ్ళ మురళీకృష్ణ,యు.భాగ్యశ్రీ భరత్,యం.పి.ఈ.ఓ ప్రశాంతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ వేప మొద్దులు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండపల్లి గ్రామ సమీపంలో వేప మొద్దులను అక్రమంగా రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని బుధవారం అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని 4500 రూపాయల చలానా వేసినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నారపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## నేడు జీడిపల్లి రిజర్వాయర్‌లో మత్స్య సంపదకు వేలం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జీడిపల్లి రిజర్వాయర్ లో మత్స్య సంపదకు 19వ తేదీ గురువారం బహిరంగ వేలం నిర్వహిస్తామని మత్స్య అభివృద్ధి అధికారి పెద్దబాబు నాయక్ తెలిపారు. జీడిపల్లి జలాశయంలో పరిధిలోని జీడిపల్లి, రామసాగరం, అంకంపల్లి, గ్రామాలు ఉన్నాయి. గురువారం ఉదయం 11:30 జీడిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో వేలంపాట నిర్వహించబడునని, దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు, 5000రూపాయలు రుసుం చెల్లించాలని తెలిపారు.

## డిప్యుటేషన్ పై గుంతకల్లు రైల్వే ఏ డి ఆర్ ఎం..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అదనపు డి ఆర్ ఎం గా పనిచేస్తున్న ఉడుత సుధాకర్ డెప్యూటేషన్ పై వెళ్తున్నారు. ఈమేరకు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి రవిశంకర్ ఆదేశాలు జారీ చేశారు. స్వతహాగా వివాద రహితుడుగా, మృధుస్వభావి అయిన సుధాకర్ భారతీయ రైల్వే ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్ కు చెందిన అధికారి. ఆయన రైల్ వికాస్ నిగాం లిమిటెడ్ (ఆర్ వి యన్ ఎల్) చీఫ్ ప్రాజెక్టు ఇంజనీర్ (సివిల్) ఎంపికైయ్యారు. 2030 జూలై 31 వరకు డిప్యూటేషన్ లో విధులు నిర్వహిస్తారు.

### హాస్టల్ వర్కర్ల పోస్టుల భర్తీలో పారదర్శకతకు తిలోదకాలు?

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ పోస్టుల భర్తీలో... పెద్ద ఎత్తున.. పైరవీలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏజెన్సీ పోస్టులను పారదర్శకంగా నిరుద్యోగులకు.. క్వాలిఫికేషన్ ఆధారంగా... కాకుండా... ఇష్టానుసారంగా పోస్టులు భర్తీ చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## నాగేపల్లి మాల్యం బస్సు వేయండి సార్!

**ప్రతిరోజు హెచ్ ఎల్ సి కెనాలపై నడుచుకుంటూ వస్తున్నాం**

**- రోడ్డెక్కిన విద్యార్థులు - ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకోని డిపో మేనేజర్**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని నాగేపల్లీ నుంచి మాల్యంకి హై స్కూల్ విద్యార్థి ప్రతిరోజు 80 మంది విద్యార్థులు నడుచుకుంటూ హెచ్.ఎల్.సి కెనాల్ పై మాల్యం పాఠశాలకు వస్తూ ఉంటారు. బస్సు సౌకర్యాలు లేకపోవడం వలన ఈ కెనాలపై నాగేపల్లి నుండి మాల్యం వరకు నడిచి వెళ్లాలంటే ఎన్నో ప్రమాదాలను దాటుకుంటూ వస్తూ ఉన్నాము. బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే లేరని విద్యార్థులు బుధవారం రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు గత 2 సంవత్సరాల నుండి చదువులకోసం మాల్యానికి వెళ్ళు చున్నాము మాకు గతంలో సరిగా బస్సు వచ్చేది ఇపుడు రావట్లేదు మాకు ఉదయం 8.30నిమిషాలకు మార్నిందనగేపల్లి కి రావాలి అని, సాయంకాలం మాల్యానికి 4.30నిమిషాలకి రావాలని అధికారులను కోరుతున్నాము అన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా చేస్తున్నట్లు వారు తెలిపారు. మేము హెచ్ ఎల్ సి కెనాల్ మీదుగా నడిచి వెళ్ళు చున్నాము ఆటోలు పట్టుకొని పాఠశాలకు వెళుతూ ఉన్నాము. ఈ ఇబ్బందుల వలన కొంతమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం మానేశారు, చదువులు ఆపేశారు అన్నారు. ఈ విషయం పై ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చెప్పిన ఆర్టీసీ డిపో మేనేజర్ పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వెళ్లగక్కారు. మాకు సహాయము చేయలేని పక్షములో రాయదుర్గం ఆర్టీసీ డిపో ఎదురుగా పెద్దగా ధర్నా నిర్వహిస్తాము అన్నారు. ఇప్పటికైనా నాగేపల్లి విద్యార్థుల బాధలను రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు స్పందించి ఆర్టీసీ అధికారులపై ఒత్తిడి తెచ్చి నాగేపల్లికి పాఠశాల వేలకు బస్సు నడిపే విధంగా చూసి విద్యార్థులు చదువుకునేలా చేయాలని నాగేపల్లి విద్యార్థులు కోరుతున్నారు.

## చరవాణి వ్యసనాలపై తల్లిదండ్రులను హెచ్చరించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : చరవాణి వ్యసనాలపై తమ పిల్లలకు తల్లిదండ్రులు నియంత్రించుకోవాలని, లేకపోతే వ్యసనాలకు అలవాటై జీవితం నాశనమయ్య దిశగా ఆలోచన చరవాణి నుంచి అలవాటు జరుగుతోందని, ఆ వ్యసనాలపై తల్లిదండ్రులు గమనించి పిల్లలకు నియంత్రణలో ఉంచుకోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.. ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ రానున్న సాంకేతిక పరంగా అనుగుణంగా విద్యార్థులు, పిల్లలు, యువత, చెడు మార్గాలు ఎంచుకోకుండా, విద్యార్థులుగా క్రమశిక్షణగా ఉండి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అదేవిధంగా తల్లిదండ్రులు మందలించినంత మాత్రాన మీ ప్రాణాలు మీరు తీసుకోవాల్సిన టువంటి అవసరం యువతకు లేదంటూ, హెచ్చరించారు.. చరవాని వలనే ఈ అనర్థాలు జరిగే అవకాశాలు ఉన్నందువలన చరవానిని దూరంగా ఉంచుకుని వారి వారి లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులు అడుగులు వేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన ఎస్సై గురుప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కనిపించిన నెలవంక...!

**-ప్రారంభమైన ముస్లింల పవిత్ర మాసం రంజాన్..**

**-వెల్లివిరిసిన ఆనందం..**



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ముస్లీంలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం నెలవంక రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో కనిపించినందున రంజాన్ మాసం ప్రారంభమైంది అన్జుమన్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు సయ్యద్ జాఫర్ తెలిపారు. ఇస్లాం మతాచారం మేరకు చంద్రుని గమనాన్ని అనుసరించి చాంద్రమానం (హిజ్రీ) కాలమానం ప్రకారం రంజాన్ తొమ్మిదో మాసం. సాధారణంగా రంజాన్ మాసం ప్రారంభ తేదీ ఆకాశంలో నెలవంక కనిపించిన నాటి నుండి ఆధారపడి ఉంటుంది. బుధవారం సాయంకాల సంధ్య సమయాన రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రంజాన్ మాసం నెలవంక కనిపించినట్లు ముస్లీం మత పెద్దలు ప్రకటించారు. ఇస్లాంమతంలోని ఐదు ప్రధాన కర్తవ్యాలలో కలిమ,నమాజు,రోజా,జకాత్,హజ్ లను ప్రతి ముస్లింవిధిగా, తప్పనిసరిగా పాటించాలి. రంజాన్ మాసంలో ప్రారంభం అనంతరం ఇషా నమాజు అనంతరం 20 రకాత్ లతో కూడిన ప్రత్యేక తరావీహ్ నమాజును చదవటం ప్రారంభించారు. ఈప్రత్యేక తరావీహ్ నమాజులో ముస్లీంల పవిత్ర గ్రంథం అయిన ఖుర్ఆన్ ను కంఠస్థం చేసిన హాఫీజ్ ఏ ఖురాన్, మౌల్వీలు పఠిస్తారు. ప్రతి మసీదులలోను, ఇళ్ళల్లోను నెలంతా దైవారాధన, అల్లా చింతనలో గడుపుతారు. ఉపవాసాలు, నమాజులు,ప్రత్యేక తరావీహ్ నమాజులను ఆచరిస్తారు. ఖురాన్ పఠనాన్ని ముఖ్యబాధ్యతగా పరిగణిస్తారు.రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందే సహెరీ (ఆహారం) తీసుకోవడాన్ని ముగించి, సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత ఇఫ్తార్ తో ఉపవాసాన్ని ముగిస్తారు. రంజాన్ మాసంలో ధనికులు తమ సంపదలో కొంతభాగాన్ని జకాత్ రూపంలోను,ఫిత్రా రూపంలో పేదలకు దానధర్మాలు చేస్తారు. గుంతకల్లులోని రైల్వే ధర్మవరం గేట్ రోడ్డులో హజ్రత్ ఖాజా గరీబన్ నవాజ్ కమిటీ అధ్యక్షులు హాఫీజ్ అబ్దుల్ మాలీక్ అధ్వర్యంలో రంజాన్ మాసం తొలి సహెరీ నుంచి చివరి సహెరీ వరకు నెల రోజుల పాటు ఉచితంగా సహెరీ ఏర్పాట్లు చేశారు.పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఎవరైనా సహెరీ ఆహారం తీసుకోవచ్చుఅని నిర్వాహకులు తెలిపారు.

## శ్రోత్రియ భూముల రైతులకు పాసు పుస్తకాలు మంజూరు చేయండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

పోతున్నాయన్నారు. ఇక్కడి రైతాంగానికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రత్యేకంగా ఒక డిప్యూటీ స్థాయి రెవిన్యూ అధికారిని నియమించి ఏళ్లుగా సాగులో ఉన్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ యంత్రాంగం ద్వారా నివేదికలు తెప్పించుకుని వాటికి శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర కు హామీ ఇచ్చారు.

## వోల్టేజ్ సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ట్రాన్స్ఫార్మర్లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం, ఫీడర్ విభజన చేపట్టడం వంటి చర్యలను వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ను సీనియార్టీ ప్రకారం పారదర్శకంగా విడుదల చేయాల ని, నూతనంగా దరఖాస్తు చేసిన రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు అందుబాటులో ఉంచి, త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పిఎం కుసుం పథకం ద్వారా అర్హులైన రైతులకు సౌర పంపుసెట్ల ఏర్పాటు వేగవంతం చేయాలని, పీఎం సూర్యకర్ యోజన అమలుపై ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. జిల్లా పరిధిలో నిర్మాణంలో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ ల పనులను వేగవంతం చేసి, భూ సేకరణ, టెండర్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## పోటా పోటీగా రాతి దూలం లాగుడు పోటీలు





బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో శ్రీ యణ్ణేరంగస్వామి రథోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున లాగుడు పోటీలను ప్రారంభించారు,ఈ లాగుడు పోటీలకు పలు చోట్ల నుండి ఏడు జట్లు బరిలోకి దిగగా పోటీల యందు మొదటి బహుమతి గా గూగూడు కుళ్లాయి స్వామి గాలి బుల్స్ జట్టు రూ.30వేలు, రెండవ బహుమతిగా లింగేశ్వరస్వామి ఎల్ ఎన్ జి. బుల్స్ రూ.21వేలు, మూడవ బహుమతిగా నాగలింగేశ్వరస్వామి గడేకల్లు భీమ లింగేశ్వరస్వామి రూ.10వేలు, గట్ట మల్లయ్య స్వామి రూ.15వేలు, నాలగవ బహుమతి గా నాగలింగేశ్వరస్వామి రూ.6వేల500, ఐదవ బహుమతిగా పులికొండ రంగస్వామి 6వేల 500 రూపాయలను దాతలు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం సింగల్ విండో అధ్యక్షుడు కొత్తపల్లి, మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకుడు తిమ్మరాజు, గోవిందవాడ సీనియర్ టిడిపి నాయకుడు సోమనాథ్ గౌడ్, వేమన్న, వన్నూరు స్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## నిర్మాణంలో ఉన్న వైసిపి కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ ఎంపీ

**నిర్మాణ సామాగ్రిని ధ్వంసం చేయడం దుర్మార్గం**

**రాజకీయ కక్షతోనే 30 లక్షల ఆస్తి నష్టం - మాజీ ఎంపీ**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో నిర్మాణ సామాగ్రిని ధ్వంసం చేయడం దుర్మార్గమని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. పట్టణంలోని వైసిపి జిల్లా ఇన్చార్జ్ అనంత వెంకట్రామి రెడ్డి, శైలజానాథ్, వెంకటరామిరెడ్డి, మెట్టు గోవింద్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్ తో కలిసి నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ నూతన నిర్మాణ సామాగ్రిని ధ్వంసం చేయడం కాకుండా దాదాపుగా 30 లక్షల వరకు సామాగ్రిని దొంగలించినట్లు ఆయన పేర్కొన్నారు. రాజకీయ కక్షతోనే ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు తావు లేదని, ఇలాంటి పనులు చేసిన వ్యక్తులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని తీరుపై ప్రశ్నిస్తే పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం సమంజసము కాదని, కూటమి పర్వతం ఖర్చు సాధింపులు ఆపి ప్రజలకు మేలు చేయాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గోవిందవాడ హైస్కూల్లో విద్యార్థులకు స్టోర్ బియ్యంతో మధ్యాహ్నం భోజనం



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం సన్న బియ్యం కు బదులుగా స్టోర్ బియ్యంతో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు వడ్డించారు. గోవిందవాడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అనంతపురంలో జరిగే సమావేశానికి వెళ్లడంతో బియ్యం స్టాక్ రూము తాళాలు ఆయన దగ్గర ఉండడంతో సన్న బియ్యం లేకపోవడంతో గ్రామంలో స్టోర్ బియ్యం తీసుకుని వచ్చి మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు వడ్డించారు. స్టోర్ బియ్యం ముద్ద కావడంతో విద్యార్థులందరూ రుచికరము లేకపోవడంతో పారేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మద్దతు ధరపై పప్పుశనగ కొనుగోలు - ఏవో పృథ్వీ సాగర్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పప్పు శనగ పంటకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరపై కొనుగోలు చేయుటకు అనుమతులు ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు. క్వింటాలు రూ.5875లు చొప్పున ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే పప్పు శ నగ కొనుగోలు చేయడం జరుగుతుందని మరియు గింజల్లో తేమ శాతం 14 % ఉండాలని తెలిపారు. ఏపీ మార్కెఫెడ్ వారికి పప్పు శనగను విక్రయించాలనుకున్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, మరియు బ్యాంకు పాస్ పుస్తకం నకలను తీసుకొని మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు.

## ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే.. వ్యవసాయ పథకాలకు అర్హత

**మండల వ్యాప్తంగా ప్రతి రైతు 11అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి : మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా సొంత పొలం ఉన్న ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా తీసుకొచ్చిన ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ 11 అంకెల విశిష్ట సంఖ్యను సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం వ్యవసాయ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, విత్తన రాయితీలు పొందాలంటే ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి



అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, విత్తన, ఎరువుల రాయితీలు, పంటల భీమా, కనీస ప్రభుత్వ మద్దతు ధర, పంట రుణాలు, వివిధ రకాల వ్యవసాయ ప్రయోజనాలు సాకారం కావాలంటే భవిష్యత్తులో సొంత పొలం ఉన్న ప్రతి రైతు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ 11 అంకెల విశిష్ట సంఖ్య అవసరమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని గుర్తు చేశారు. ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదుకు రైతు పట్టాదారు పాసు పుస్తకం, 1బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింక్ అయినా మొబైల్ ను రైతు సేవ కేంద్రానికి తీసుకెళ్లి సిబ్బంది నుంచి ప్రత్యేక ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు మరోసారి రైతులకు గుర్తు చేశారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో ప్రతిభ కనపరిచిన శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ హై స్కూల్ మరోసారి తన ప్రతిభ పటిమను రుజువు చేసింది. పాఠశాలలో గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యార్థులను రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి విశిష్ట విజయాలను సాధించారు. మా పాఠశాల విద్యార్థులు బి సంతోష్, కె ఆదిత్య చంద్రారెడ్డి మరియు బి జ్ఞానేశ్వర్ (రైసింగ్ స్టార్ రైసింగ్) రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. కఠినమైన పోటీలో విజయవాడ కేంద్రం నందు 17వ తేదీ మంగళవారం రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి పోటీలలో పాల్గొని ముఖ్యంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులను అధిగమిస్తూ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు. విజయం సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని మరియు విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం (కరస్పాండెంట్) వేముల శ్రీనివాసులు, హెచ్ఎం సుమా శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

## ఆసుపత్రి ఫార్మసీలో డిషుం డిషుం

» మొదటి పేజీ తరువాయి

తీర్చిదిద్దుకొని సేద తీరుతున్నారు.

**నిబంధనలకు పాతర...:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని ఫార్మసీలో కనీస అవగాహన లేని అధికార యంత్రాంగం కళ్ళు మూసుకుని కిందిస్థాయి ఉద్యోగులు చేస్తున్న అవకతవకలపై అవగాహన లేని తనంతో ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా నిబంధనలను పాటించకుండా కాంట్రాక్ట్ కు సంబంధించి అసలు కాంట్రాక్టర్ కు కాకుండా వేరే కాంట్రాక్టర్లు ఈ వ్యవహారంలో సిబ్బంది ఉన్నతాధికారులు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకున్నారని దీంతో అధికారుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఇందులో సదరు కాంట్రాక్టర్ ఇక్కడ ఉన్న అధికారులకు భారీ మొత్తంలో లబ్ధి చేకూరించిన నేపథ్యంలోనే ఈ వ్యవహారం ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారిందని విమర్శిస్తున్నారు. దీంతో నిబంధనలను పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా ఎలా వ్యవహరిస్తారంటూ ఒకరిపై ఒకరు దూషణలకు దిగి ఈ వ్యవహారాన్ని తెర లేపారు అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో కనీస బాధ్యతలను కూడా పాటించకుండా ఒకరిపై ఒకరు దూషించుకున్నట్లుగా ఏకంగా కొట్టుకునే స్థాయికి పరిస్థితి దిగజారింది.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలంలో అమీనా కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సంధ్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారిచే మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర అమీనా ఆప్టికల్స్ లో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 80 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పే స్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 22 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి యజమాని సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులతో గదిలో నుంచి టేబుల్ లను బయటికి విద్యార్థులు తీసుకొని వస్తున్నారు. విద్యార్థుల చేత ఏ పనులు చేయించుకో కూడదని ఆదేశాలు ఉన్న ఇక్కడ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు. బాలికల చేత కూడా టేబుల్ తీసుకొని పోతున్నారు. సరస్వతి పూజ సందర్భంగా గదిలో ఉన్న టేబుల్ లను విద్యార్థులు చేత పనులు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థులు చేత పనులు చేయించకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది.

## బాధ్యతగా ఇంటింటా తడి చెత్త, పొడి చెత్త సేకరించాలి

**ఎంపీడీవో రాధాకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు**



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇంటింటా తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని ఎంపీడీవో రాధాకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు, ఏవో భాస్కర్ బాబు పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణకు మంజూరైన ట్రైసైకిల్, ప్లాస్టిక్ బుట్టలను బుధవారం అధికారులు పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధాకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు, ఏవో భాస్కర్ బాబు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణకు మండలానికి 26 ట్రై సైకిల్స్, 156 ప్లాస్టిక్ బుట్టలు ప్రభుత్వం సరఫరా చేసినట్లు తెలిపారు. వీటిని గ్రామ జనాభా ప్రాతిపదికన గ్రామ పంచాయతీలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్త పట్ల వారికి అవగాహన కల్పించి, వాటిని సక్రమంగా సేకరించి సంపద సృష్టి కేంద్రానికి తరలించాలని తెలిపారు. చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేసి పంచాయతీ అభివృద్ధిని పెంచాలని పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వసికేరి మహేష్, అబ్దుల్ మునాఫ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత



వజ్రకరూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాగులపాడు గ్రామంలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ సంధ్య, అవుట్రీచ్ వర్కర్ రమాదేవి, సూపర్వైజర్ రబియా, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలను నిర్మూలించడానికి అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా తమ వంతు బాధ్యతగా సహకరించాలన్నారు. బాల్య వివాహాల రహిత అనంతపురం జిల్లాగా చేయడమే ఐసిడిఎస్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా 18 ఏళ్ల లోపు వయసున్న బాలికలకు వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 181, 100, 112కు సమాచారం అందచేయాలన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. బాల్య వివాహాల నియంత్రణకు కట్టుబడి ఉంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె వన్నూరమ్మ, ఏఎన్ఎం సురేఖ, అంగన్వాడి టీచర్లు లక్ష్మీదేవి, రాములమ్మ, సుశీల, సుధామణి, ఆశా కార్యకర్తలు భార్గవి, జయలక్ష్మి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి : మండల విద్యాశాఖ అధికారులు



రామగిరి మేజర్ న్యూస్: విద్యా హక్కు చట్టం 2009 ని అనుసరించి సెక్షన్ 12(1 )c ప్రకారం రామగిరి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 2026- 27 విద్యా సంవత్సరమునకు ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోండి అని మండల విద్యాశాఖ అధికారులు ప్రకాష్, శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ దరఖాస్తులు ఫిబ్రవరి 20వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించబడును అని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## పునరావృత నేరస్తులపై కఠిన చర్యలు

- నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
- ధర్మవరం సబ్‌డివిజన్‌లో పోలీసులు కీలక నిర్ణయాలు
- శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన లక్ష్యం



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా శాంతిభద్రతలే పరిరక్షణగా ముందుకు వెళ్లాలని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లతో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ బుధవారం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న నిందితుల కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పునరావృత నేరాల్లో పాల్గొంటున్న నిందితులను ప్రత్యేకంగా గుర్తించి,వారిపై బైండోవర్ ఫార్ఫీచర్ చర్యలు, ఎక్స్టర్న్‌మెంట్ ప్రక్రియలు మరియు అవసరమైతే ప్రివెన్షన్ ఆఫ్ డి టెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. అలాగే పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా, రిమాండ్‌కు పంపించే చర్యల ద్వారా భవిష్యత్తులో నేరాలను అరికట్టాలని సూచించారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పునరావృత నిందితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. ఈ సమావేశం ద్వారా నేర నియంత్రణలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే దిశగా నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## బేరం కుదిరింది..!!

▸▸ మొదటి పేజీ తరువాయి



ఆలస్యం క్షణాల్లో అక్కడికి వాలిపోయిన టౌన్ ప్లానింగ్ అధికారులు యమ సీరియస్‌గా వ్యవహరించారు. నిర్మాణ పనులను అప్పటికప్పుడు ఆపి వేయిం చడంతో పాటు నిర్మాణ పనులు జరుగుతున్న ఏరియాని కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

**అంతే సీన్ కట్ చేస్తే..** మరో గంటలోనే నిర్మాణ పనులు పునః ప్రారంభమయ్యాయి. దీన్ని బట్టి చూస్తే.. సదరు టౌన్ ప్లానింగ్ అధికారుల సచ్ఛిలత తెలిసిపోతోంది. అంతే కాదు సుమ స్థానిక ప్రజాప్రతినిధితో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా బేరం కుదిరిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఎవరు ఆ ప్రజా ప్రతినిధి.. బేరం ఎలా కుదిరింది.. నిలిపిన పనులను గంటలోనే ఎలా ప్రారంభించ గలిగారు ఆసక్తిగల ఆధారాలతో పాఠకుల ముందుకు మరో కథనం తీసుకొస్తాం.

## బాలయ్య ఇటు వైపు చూడయ్యా..!

6 సంవత్సరాలుగా ఉప్పరపల్లి చెరువుకు అందని హంద్రీనీవా నీరు..

నీరు వదలాలంటూ తాహసిల్దారుకు అర్జీ ఇచ్చిన గ్రామస్తులు..



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల ఉప్పరపల్లి గ్రామచెరువుకు 6 సంవత్సరాలకు కావస్తున్న హంద్రీనీవా ద్వారా నీరు అందించకపోవడంతో మంగళవారం నాడు తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది, ఈ విషయమై గ్రామ ప్రజలు గ్రామంలోని నీటి ట్యాంక్ వద్ద ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు, వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నీరు వదిలే సమయంలో , సోమిరెడ్డిపల్లి చెరువు నుంచి కుర్లపల్లి కుంట ద్వారా ఉప్పరపల్లి, కల్లూరు చెరువుకు నీరు అందిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు, అయినప్పటికీ ఆ కాలువలో వున్న ముళ్ళ పొదలను తొలగించడానికి చందాలు వేసుకొని గ్రామస్తులు, రైతులు తొలగిస్తున్నాము కానీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా మా గ్రామ చెరువుకు హంద్రీనీవా నీరు కోసం ఎదురు చూస్తున్నాము, నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు వచ్చిన మా చెరువుకు మాత్రం నీరు రావడం లేదంటూ ఉప్పరపల్లి గ్రామస్తులు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ముఖ్యంగా గ్రామంలో రైతులకు సంబంధించి దాదాపు 20 బోర్లు ఉన్నాయి,భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులకు చెందిన బోర్లు కొన్ని నిలిచిపోయినట్లు తెలిపారు, ఇప్పటికైనా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందించి మా గ్రామానికి నీరు వచ్చే విధంగా చూడాలని ఉప్పరపల్లి గ్రామస్తులు కోరుతున్నారు, ఈ విషయమై మంగళవారం నాడు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి కి ఉప్పరపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందించడం జరిగింది , ఆమె స్పందిస్తూ , వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

### రేపటి నుంచి నింబగల్లులో

శుక్రవారం శ్రీ గురు సిద్ధప్ప స్వాముల ఆధ్వర్యంలో బిక్షాటన

## శ్రీ గురు సిద్ధావధూతల రథోత్సవాలు

శనివారం శ్రీ గురు అంజనదాసుల చిత్రపటం ఊరేగింపు

ఆదివారం సాయంత్రం రథోత్సవం, రాత్రి 7.30 నిమిషములకు లంకా దహనం



నింబగల్లు గ్రామంలో కొలువైన భగలాముఖీ అమ్మవారు



మఠంలో పూజలందుకుంటున్న సిద్ధామదూత



ఏడవ పీఠాధిపతులు శ్రీ గురు సిద్ధప్ప స్వామి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలం లోని నింబగల్లు గ్రామంలో అవధూత సిద్ధప్ప స్వామి మఠంలో శ్రీ గురు సిద్ధావదూతల వారి రథోత్సవ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించేందుకు గ్రామ ప్రజలు, భక్తులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మఠం ఏడవ పీఠాధిపతులు శ్రీ గురు సిద్ధప్ప స్వామి తెలిపారు. రథోత్సవ ఉత్సవాల వివరాలను బుధవారం పీఠాధిపతులు విలేకరులకు వెల్లడించారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ శుక్ల చవితి 2026 ఫిబ్రవరి 20వ తేదీ శుక్రవారం పగలు బిక్షాటన కార్యక్రమం శ్రీ గురు సిద్ధప్ప స్వాములవారి ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు. 2026 పంచమి శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ గురు అంజనదాసుల వారి చిత్రపటం లత్తవరం శ్రీరామదాసు కుమారుడు కృష్ణయ్య ఇంటి నుంచి మఠం సన్నిధికి ఊరేగింపుతో బయలుదేరనున్నట్లు తెలిపారు. అనంతరం అదే రోజు రాత్రి 9.15 నిమిషములకు జెండా ప్రతిష్టాపన ఉండునని వెల్లడించారు. తదుపరి శ్రీ భగలాముఖీ అమ్మవారి పూజ తదనంతరం అన్నదానం, నంది కోలాటాలతో పురంతర ఖడ్గములు చెప్పుకుంటూ గంగ పూజ నిర్వహించి గంగను తెచ్చుట ఉండునని చెప్పారు. ఆలూరు శ్రీ గురు సిద్దేశ్వర స్వాముల వారి జీవ సమాధి నుంచి తెచ్చిన తీర్థమును, జెట్టి రామాంజనేయులు కుమారుడు బసప్ప ఇంటి నుంచి తెచ్చుట, తెల్లవారు జామున బలి అన్నము వేసిన తరువాత ఉత్సవము జరుపుట, చివరిగా కార్ణీకము (భవిష్యవాణి) చెప్పుటతో రెండో రోజు ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. 2026 ఫిబ్రవరి 22వ తేదీ షష్టి ఆదివారం సాయంత్రం 4.35 నిమిషములకు మహా రథోత్సవం వైభవంగా గ్రామ పురవీధుల వెంబడి కొనసాగనున్నట్లు వివరించారు. అదే రోజు రాత్రి 7.30 నిమిషములకు గ్రామస్తులు, భక్తాదుల ఆధ్వర్యంలో లంకా దహనం కోలాహలంగా జరుగునని అవధూత శ్రీ గురు సిద్ధప్ప స్వామి చెప్పారు. శ్రీ గురు సిద్ధావధూతల వారి మహా రథోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పీఠాధిపతులు పిలుపునిచ్చారు.

## పి.వెంగన్నపల్లి జెడ్పి హైస్కూల్ విద్యార్థినులకు సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ ద్వారా 20సైకిళ్ల పంపిణీ



**యాడికి, మేజర్ న్యూస్ :** బాలికా విద్యను ప్రోత్సహించే దిశగా మరియు రవాణా సౌకర్యం లేక పాఠశాల మానేసే పరిస్థితిని నివారించేందుకు, సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ (గుడిపాడు యూనిట్) ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టింది. తమ సామాజిక బాధ్యతలో భాగంగా పి వెంగన్నపల్లి గ్రామంలోని జెడ్పి హైస్కూల్ కు చెందిన 20 మంది విద్యార్థినులకు బుధవారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినులు రవాణా ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ సైకిళ్లను అందజేస్తున్నాం. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినులు ఈ సైకిళ్లను తిరిగి పాఠశాలకు అప్పగించాలి, తద్వారా తర్వాతి బ్యాచ్ విద్యార్థినులకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కాసప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ మరియు సాగర్ సిమెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీని సందర్శించిన ఏజీఎస్ విద్యార్థులు







### అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో ఏజిఎస్ విద్యార్థులను కలిపిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

### ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ని సందర్శించడానికి ఏజీఎస్ విద్యార్థులను ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో మాక్ అసెంబ్లీ నిర్వహించగా నేడు అదే స్ఫూర్తితో అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన ఏజీఎస్ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు బృందాన్ని అమరావతిలోని అసెంబ్లీ సందర్శించడానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో అసెంబ్లీ ఎలా జరుగుతుందనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు దగ్గరకు విద్యార్థులు, ఉపాధ్యాయులను, ఎమ్మెల్యే సురేంద్రబాబు కలిపారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత సంవత్సరం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరువతో మాక్ అసెంబ్లీ నిర్వహించగా, అదే స్ఫూర్తితో అనంతపురం జిల్లాకు చెందిన ఈజీఎస్ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయుల బృందాన్ని అసెంబ్లీకి తీసుకువచ్చానని, వారికి అసెంబ్లీ ఎలా జరుగుతుంది ఏ సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తారు అనే విషయాన్ని విద్యార్థులకు తెలుపడం నాకు సంతృప్తి కలిగిందన్నారు.



# ధర్మవరం ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలు

**- పేదలకు సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యం అందించాలన్నదే మంత్రి సత్య కుమార్ ధ్యేయం**
**- హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తమ వంతు కృషి చేస్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి సహకారంతో రూ.98,71,475 విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు ధర్మవరం ఏరియా ఆసుపత్రికి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వైద్య పరికరాల ఏర్పాటు కార్యక్రమాన్ని బుధవారం హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని ధర్మవరం ప్రాంతంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఈ అత్యాధునిక పరికరాలను అందించారని చెప్పారు. మంత్రి ప్రత్యేక శ్రద్ధ, కృషి, నిరంతర అనుసరణ వల్లే ఈ స్థాయి సదుపాయాలు ధర్మవరం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ఆసుపత్రికి అందిన పరికరాల్లో ఫుల్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్, 4 ప్రోబ్స్‌తో కూడిన యు ఎస్ జి స్కానర్ కలర్ డాప్లర్ అల్ట్రాసౌండ్ సిస్టమ్, బి ఈ ఆర్ ఏ (బ్రెయిన్‌స్టెమ్ ఎవోక్డ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ) విత్ ఏ ఎస్ ఎస్ ఆర్ (కంప్యూటర్ మరియు ప్రింటర్‌తో), డబుల్ పంచ్ లాప్రోస్కోపీ సెట్ వంటి అనేక అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని హరీష్ బాబు వివరించారు. ఈ పరికరాల ద్వారా అత్యవసర వైద్యం, ప్రసూతి సేవలు, సాధారణ రోగుల చికిత్స మరింత వేగంగా, ఖచ్చితంగా, నాణ్యంగా అందించగల సామర్థ్యం ఆసుపత్రికి పెరిగిందన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రాంతీయ వైద్య సదుపాయాలను ఆధునీకరించడంలో ముందుండి పనిచేస్తున్నారని హరీష్ బాబు అన్నారు.

## ధర్మవరం కోర్టులో బాంబు బెదిరింపు కలకలం

**- ఆర్డీఎక్స్ హెచ్చరికతో ధర్మవరం కోర్టు ఖాళీ**
**-డాగ్స్ స్క్వాడ్ తో పోలీసులు విస్తృత తనిఖీలు**
**- పుకారని తేలడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధిమేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ధర్మవరం కోర్టుకు బాంబు బెదిరింపు సందేశం వచ్చినట్లు సమాచారం రావడంతో అటు పోలీసు ఇటు న్యాయవాదులు కోర్టు సిబ్బంది భయభ్రాంతులకు గురై కోర్టు హాలు నుంచి పరుగులు తీసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.జిల్లా కోర్టు నుంచి ధర్మవరం కోర్టుకు మెసేజ్ రావడంతో విధుల్లో ఉన్న న్యాయవాదులు భయభ్రాంతులకు గురయ్యారు.కోర్టు కాంప్లెక్స్‌లో ఆర్డీఎక్స్ బాంబు పెట్టినట్లు సందేశంలో పేర్కొనడంతో పాటు, మధ్యాహ్నం 12 గంటలకు బాంబు పేలే అవకాశం ఉందని హెచ్చరిక వచ్చింది.దీంతో వెంటనే కోర్టు ఆవరణలో ఉన్నవారందరినీ ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సమాచారం అందుకున్న న్యాయవాదులు తమ విధులను నిలిపివేసి కోర్టు ప్రాంగణం బయటకు పరుగులు తీశారు. జూనియర్ సివిల్ జడ్జి కార్యాలయ సూపరింటెండెంట్‌కు ఈ బెదిరింపు సందేశం అందినట్లు తెలిసింది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కోర్టు ప్రాంగణానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు.బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ల సహాయంతో కోర్టు హాలు చుట్టుపక్కల విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.అయితే ఎలాంటి అనుమానాస్పద పేలుడు పదార్థాల ఆధారాలు లభించలేదని వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ పేర్కొనడంతో కోర్టు లోని న్యాయవాదులు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..

**-ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.**



మడకశిర,రూరల్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని చందకచర్ల పంచాయతీ దిగువ అచ్చంపల్లి గ్రామంలో బుధవారం స్థానిక తెదేపా నాయకులు నూతన బోరుబావిని ఏర్పాటు చేశారు. వేసవి కాలం కావడంతో గ్రామంలో తాగు నీటి సమస్య ఏర్పడడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక తెదేపా నాయకులు బోరుబావిని ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటిని అందించారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు నూతనంగా ఏర్పాటు చేసిన బోరుబావిలో పుష్కలంగా నీరు లభించడంతో తమకు ఇక తాగునీ టి సమస్య తీరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు తాగునీటి సమస్య తీర్చిన శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు అదే విధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి, స్థానిక నాయకులకు అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర విజేత జట్టుకు సన్మానం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి లిప్ క్రికెట్ ఉపాధ్యాయ గవర్నమెంట్ నందు రాష్ట్ర విజేతగా నిలిచిన శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యయ జట్టును జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, ఉప విద్యాశాఖ అధికారి జాన్ రెడ్డప్ప జిల్లా కలెక్టరేట్ నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఎన్విఆర్ ట్రస్ట్ సభ్యులు నాగేంద్రబాబు, ఆదినారాయణ ఈ కార్యక్రమం ఏర్పాట్లను చేయడం జరిగింది. కలెక్టర్ జట్టు యొక్క కృషిని అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా జట్టును ప్రథమ విజేతగా నిలపడం చాలా గొప్ప విషయమని, ఇందుకు జట్టు సభ్యులందరి సమిష్టి కృషితో పాటు, జట్టు ఆర్గనైజర్లు, విద్యాశాఖ అధికారుల కృషి మరువలేనిదని ప్రశంసించారు. అనంతరం జట్టు సభ్యులందరూ కలిసి డిఇఓ క్రిష్టప్పని, డివైఈవో జాన్ రెడ్డప్ప మరియు ఎన్విఆర్ ట్రస్టు సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎంఈఓ గోపాల్ నాయక్, ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్లు లక్ష్మీనారాయణ, చరణ్, సుహాసిని, జట్టు కెప్టెన్ సందీప్ కుమార్, జట్టు సభ్యులు నీలం అశోక్, రామాంజనేయులు యాదవ్, వేమ నారాయణ, వెంకటేష్ నాయక్, ఆనంద్, రఫీ, హరీష్, సుదర్శన్, అశోక్, రాము, మహేష్ కృష్ణ, రామాంజనేయులు, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్‌ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక చైతన్యానికి మార్గం

**- మంత్రి సత్య కుమార్ యాదవ్**



శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముస్లిం సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రత, సహనం, దానం, సేవాభావం, ఆత్మశుద్ధి వంటి మహత్తర విలువలను ప్రపంచానికి చాటిచెప్పే ఈ రంజాన్ మాసం ప్రతి ఇంటికి శాంతి, ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాస దీక్ష ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించుకోవడమే కాకుండా సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్థనలు రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూర్చాలని, సమాజంలో సౌహార్దత, ఐక్యత, సహోదరభావం మరింత పెంపొందాలని ఆయన తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ప్రతి కుటుంబంపై దైవ అనుగ్రహం నిలిచి, ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధి ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతూ ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అందరూ ఆధ్యాత్మిక చింతనతో, పరస్పర ప్రేమతో, సేవాభావంతో జీవించాలని మంత్రి పిలుపునిచ్చారు.

## ప్రతి విద్యార్థికి రాజకీయాలపై అవగాహన ఉండాలి

**- ఎజీపస్ విద్యార్థుల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వీక్షణలో ఎమ్మెల్యే పరిటాల సునీత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుంచే రాజకీయాలు, కరెంట్ అఫైర్స్ మీద అవగాహన ఉండాలని విద్యార్థులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచిం చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏజీఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్ని వీక్షించారు. స్పీకర్ అనుమతితో వారు శాసనసభ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా ఎమ్మెల్యేలను ప్రత్యేకంగా కలిశారు. అసెంబ్లీ సమావేశాలు ఎలా ఉన్నాయి.. అక్కడ ఏమేమి తెలుసుకున్నారని విద్యార్థులనడిగి ఆరా తీశారు. ప్రతి ఒక్కరికి చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయన్నది తెలుసుకోవాలన్నారు. రాజకీయాల్లో మంచి, చెడు రెండూ ఉంటాయని.. వాటిని గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## బోర్వెల్ రిగ్స్ ఓనర్స్ అసోసియేషన్ నిరవధిక సమ్మె




కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- ఆంధ్రప్రదేశ్ లో ప్రాంతాలు బోర్వెల్ ట్రక్స్ డ్రిల్లింగ్ యజమానులు సమ్మె బాట పట్టారు. అందులో భాగంగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం లో రిగ్స్ బోర్వెల్ అసోసియేషన్ యాజమాన్లు కూడా సమ్మెబాట పట్టారు. పట్టణంలో మోడల్ స్కూల్ దగ్గర దాదాపుగా 20 బోర్ బండ్లు ఆపి, మంగళవారం నుంచి నిరవధిక సమ్మె నిర్వహించారు. బోర్వెల్ యజమానులు ధరల పెంపు కోసం నిరవధిక సమయాన్ని ప్రకటించారు. వారు డీజిల్, స్పేర్ పార్ట్స్, పెరిగిన కారణంగా ప్రస్తుతము బోర్వెల్ యాజమాన్లకు గిట్టుబాటు ధరలు తక్కువగా ఉన్నాయని, పెట్టుబడికి తగిన వారికి తగిన ఆదాయం రావడంలేదని, వారు ఈ సమ్మెబాట పట్టారు. అందుకు రైతులు బోర్వెల్ ఏజెంట్లు తదితరులు వీరికి సహకరించి ఈ సమ్మెను జయవంతం చేయవలసిందిగా బోర్వెల్ అసోసియేషన్ యజమానులు కోరుతున్నారు. తదుపరి వీరు నిర్ణయాలు తీసుకొని కొత్తవిధానాలు ప్రకటిస్తారు.

## మాత శిశు మరణాల రేటును తగ్గించాలి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - శ్రీ సత్యసాయి జిల్లాలో మాత శిశు మరణాల రేటును తగ్గించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. గత ఏడాది జూన్ నుంచి డిసెంబర్ వరకు నమోదైన ఆరు మాతృ మర ణాలపై కలెక్టర్ బుధవారం సమీ క్ష సమావేశంలో చర్చిం చారు. మాతృ మరణాలకు దారి తీసిన కారణాలను విపులంగా పరిశీలించి, సంబంధిత అధి కారులతో చర్చించారు. ప్రతి గర్భిణీ మహిళతో పాటు ప్రమాద హెచ్చరికలో ఉన్న గర్భిణీలను ముందస్తుగా గుర్తించి, నిరంతర పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. ఏ తల్లి ప్రసవ సమయంలో మరణించకూడదు –ఏ శిశువు జనన సమయంలో మరణించకూడదు అనే లక్ష్యంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మాతా శిశు మరణాల రేటును తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించడం, అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను వినియోగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్, డిఐఓ సురేష్ బాబు, గైనకాలజిస్ట్ శశిరేఖ పాల్గొన్నారు.

## మ్యుటేషన్ ప్రక్రియను ఉచితంగా

# పూర్తి చేస్తాం..

**– హిందూపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసి ఎం. మౌర్య భరద్వాజ్**



**శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** హిందూపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం శ్రీసత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో క్లెయిమ్ చేయని భూములు, ఇతరుల పేరిట నమోదైన భూములు, పట్టాదారు వివరాలు, మిగులు భూములు వంటి అంశాలు 12, 13 కాలమ్స్‌లో గతంలో నమోదైన విషయాలను పరిశీ లించారు. ఈ భూములకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుండి సంబంధిత పత్రాలు (డాక్యుమెంట్లు) సమర్పించు కోవాలని సూచించారు. అలాగే ఈసీ, ఆర్ఓఆర్ (అడంగల్), కార్యాలయ రికార్డులను పరిశీలించి, భూమి అనుభవంపై ప్రక్క రైతుల నుండి స్టేట్‌మెంట్‌లు తీసుకుంటామని తెలిపారు. పూర్తి స్థాయి పరిశీలన అనంతరం అర్హులైన వారికి వెబ్‌ల్యాండ్ అడంగల్‌లో మ్యూటేషన్ ప్రక్రియ ను ఉచితంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కోరారు. ఎన్నికల ఓటర్ లిస్ట్ కు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 2002 ఓటర్ లిస్ట్ ను ప్రస్తుత ఓటర్ లిస్ట్ తో మ్యాపింగ్ చేయడం గురించి, డెమోగ్రాఫి కల్ సిమిలర్ ఎంట్రీస్ ప్రతి వచ్చే ఎలక్షన్ క్లెయిమ్ ల గురించి అధికారులను అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జీ. వెంకటేష్, డిప్యూటీ తహశీల్దార్ మైను ద్దీన్, హిందూపూర్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, సర్వేయర్ సురేష్ కుమార్, ఆర్.ఐ. అమరేంద్ర, వి.ఆర్.ఓలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలలో..

## అనంతపురం పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ

# విద్యార్థుల హవా..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** దేశం నాకేమిచ్చింది అని కాకుండా దేశానికి నేను ఏమి ఇచ్చాను అనే భావనను విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరం నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్న ప్రేరణ ఉత్సవ్ పోటీల నిర్వహణలో భాగంగా... పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం అనంతపురం, జిల్లా విద్యాశాఖ, మరియు సమగ్ర శిక్ష అనంతపురం వారు సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలలో పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం అనంతపురం కు చెందిన ఏ.జీ.వీ.ఆర్. లక్ష్య, ఏ. జితేంద్ర అనే విద్యార్థులు గుజరాత్ వద్ నగర్ లో జరిగే ఏడు రోజుల శిక్షణాకార్యశాలకు అనంతపురం జిల్లా నుంచి ఎంపికైనట్లు ఈ జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలకు వేదిక అయినా పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం అనంతపురం ప్రిన్సిపాల్ మార్కండేయలు సూరి తెలియజేశారు. అనంతపురం జిల్లా వివిధ మండలాల నుండి నుండి జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలకు హాజరైన సుమారు 40 మంది విద్యార్థులకు వికసిద్భారత్ 2047, ప్రేరణ ఉత్సవకు నేను ఎందుకు ఎంపిక కావాలి మరియు దేశానికి నేనేమిస్తున్నాను అనే అంశాల మీద నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వ, చిత్రకళ, కథ, కవిత, పాటల, పోటీలలో ప్రతిభ కనబరిచిన 14 మంది చిన్నారులకు రెండవ స్థాయిలో మౌఖిక పరీక్షలు నిర్వహించి అందులో అత్యుత్తమ సమాధానాలు ఇచ్చిన ఈ ఇద్దరు చిన్నారులను ఎంపిక చేశారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారులు వేణుగోపాల్, నారాయణ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయిని మౌనిక సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉపాధ్యాయులైన లంక వెంకట రమణ, శేషాచార్యులు, నాగరాజు, సాయి శ్రీ, సురేష్ లు న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించారు. ఈ జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు, పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు కేంద్రీయ విద్యాలయ అనంతపురం ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు సూరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ అభినందించారు.

## కొవ్వూరు నగర్ హత్య కేసు ఛేదింపు..

# 4 గంటల్లోనే ఆరుగురు అరెస్ట్!!

**● 3 సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ మీడియా సమావేశంలో వెల్లడి ● ప్రధాన నిందితుడు పరారీ**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలోని కొవ్వూరు నగర్ ప్రాంతంలో జరిగిన గౌసియా బేగమ్ హత్య కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఈ ఘటనలో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడు మల్కి జాఫర్ పరారీలో ఉన్నాడు. గత 16వ తేదీ రాత్రి సుమారు 9 గంటల 30 నిమిషాల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. మల్కి జాఫర్ తన భార్యతో హత్యకు గురైన గౌసియా బేగమ్ కుమారుడు ఇమ్రాన్ ఖాన్ సన్నిహితంగా ఉన్నాడనే అనుమానంతో తీవ్ర కోపం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో అతను ముందే కుట్ర పన్నినట్టు పోలీసుల విచారణలో తేలింది. ప్లాన్ ప్రకారం అతను తన బంధువులను గౌసియా బేగమ్ ఇంటికి పంపించాడు. నిందితులు ఇమ్రాన్ ఖాన్‌ను కట్టెలతో కొట్టి హత్య చేయాలనే ఉద్దేశంతో దాడికి పాల్పడ్డారు. ఆ సమయంలో అడ్డుగా వచ్చిన తల్లి గౌసియా బేగమ్‌ను కూడా నిర్దాక్షిణ్యంగా కట్టెలతో కొట్టి, కాలితో తన్నడంతో ఆమె అక్కడికక్కడే స్పృహ కోల్పోయింది. తీవ్ర గాయాలపాలైన గౌసియా బేగమ్‌ను కుటుంబ సభ్యులు వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు ఆమెను పరీక్షించి మరణించినట్టు నిర్ధారించారు. ఈ ఘటనలో ఇమ్రాన్ ఖాన్‌తో పాటు అతని భార్య కూడా గాయపడ్డారు. గాయపడిన ఇమ్రాన్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పక్కా సమాచారంతో ఈరోజు ఉదయం బళ్లారి బైపాస్ రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో అరెస్టైన వారిలో మహిళలు కూడా ఉండటం సంచలనంగా మారింది. ప్రధాన నిందితుడు మల్కి జాఫర్ పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ హత్య కేసును తక్కువ సమయంలోనే ఛేదించిన పోలీసుల పనితీరుపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.



## ఈద్ కా చాంద్ ముబారక్

**- ముస్లింలకు రంజాన్ మాసం ఆరంభ శుభాకాంక్షలు తెలిపిన అనంత**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదర సోదరీమణులందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శు భాకాంక్షలు తెలియజేశారు. “రంజాన్ అంటే ఉపవాస దీక్ష మాత్రమే కాదు. మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ. బుధవారం సాయంత్రం నెలవంక దర్శనంతో మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రఖ్యాతి గాంచిన విశిష్ట ఉపవాసాల మాసం ప్రారంభమైంది. ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ‘ఈద్ కా చాంద్ ముబారక్’” అని పేర్కొన్నారు.

## అర్హత ఉన్న రైతులందరికీ యూనిక్ ఐడి అందించాలి

**– సోమల ప్రకాష్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలోని అర్హత గల రైతులందరికీ యూనిక్ ఐడి నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రవీంద్రను బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమలప్రకాష్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి, రైతుల భవిష్యత్తు అవసరాలు తీర్చడానికి, అర్హులను గుర్తించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రతి రైతుకు యూనిక్ ఐడి అందించడానికి చెల్లెలు చేపట్టిందని, అర్హత గల ప్రతి రైతు తమ వివరాలు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేసి నమోదు చేయించుకోవాలన్నారు. వీటి కోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ అందించాల్సి ఉంటుందన్నారు. మండల పరిధిలో సుమారు 20,000 మంది రైతులకు గాను 18,000 మంది నమోదు చేయించుకున్నారని మిగిలిన రైతులు సకాలంలో నమోదు చేయించుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర మాట్లాడుతూ అర్హత ఉన్న రైతులందరూ తమపాస్ పుస్తకాలు ఆధార్ లింకు ఫోన్ నెంబర్లు తమ కార్యాలయంలో అందజేసిన సంబంధిత రైతులకు యూనిట్ నెంబర్లకు నమోదు చేయడం జరుగుతుందని వీటి పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## రీ- సర్వే పనులను తనిఖీ చేసిన ఆర్డీవో



**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ బాబు బుధవారం మండలంలోని దేమకేతేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ- సర్వే జాయింట్ ఎల్పీఎం ప్రత్యేక డ్రైవ్‌ను తనిఖీ చేశారు. పునఃసర్వే రికార్డులు, భూ హద్దులు, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్స్, ఆన్‌లైన్ డేటా నవీకరణ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భూ రికార్డుల్లో తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, గ్రామ అకౌంట్లలో సమయానుకూలంగా డేటా చేర్చాలని సూచించారు. జాయింట్ ఎల్పీఎం హోల్డర్లు, సర్వే సిబ్బందితో మాట్లాడి పనుల పురోగతిని ఆరా తీశారు. పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మనోజ్ కుమార్, డిటి జగన్నాథ్ మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## హిందూపురంలో శివాజీ విగ్రహ స్థాపనకు రూ. 1.25 లక్షల సహాయం



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురంలో చత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు ప్రముఖ కాంట్రాక్టర్ వై.చంద్రశేఖర్ చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్‌కు ?1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. త్వరలో మేలాపురం సర్కిల్ సమీపంలో ప్రతిష్ఠించబోయే చత్రపతి శివాజీ విగ్రహనికి స్టోన్ వర్క్‌కు ఈ నిధులు ఉపయోగపడతాయి అన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు కెవి.చలపతి, ఉపాధ్యక్షుడు దేవాంగం శంకరప్ప శివన్న, కార్యదర్శులు ఆర్టీసి జగదీష్, రామకృష్ణ, సహాయక కార్యదర్శులు శంకర్, శ్రీరాములు, వానరసేన తరపున గౌరవ అధ్యక్షుడు ప్రాణేష్, అధ్యక్షుడు ప్రణయ్ లు పాల్గొన్నారు. ట్రస్ట్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## పట్టుబడ్డ వాహనాల వేలం పూర్తి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాల వేలం పాట బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాల మొత్తం 29302 రూపాయలు. వేలం పాడినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారిని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ రేవతి మరియుసిబ్బంది పోలీసు సిబ్బంది వేలంపాటదారులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవం.. మద్దానేశ్వర స్వామి రథోత్సవం

**-- రథోత్సవాన్ని ప్రారంభించిన ఆలయకమిటీ అధ్యక్షులు**





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని 74 ఉడేగోళం సమీపంలో వెలిసిన మహిమాన్వితుడు శ్రీ మద్దానేశ్వరస్వామి రథోత్సవం అశేష భక్తజన సందోహం మధ్య బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం గంగాపూజ, గణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, వాస్తు శాంతి హోమం, బిల్వా ర్చన తో పాటు పూర్ణాహుతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా రథాన్ని రంగురంగుల పుష్పాలు, జెండాలతో శోభాయమానంగా అలంక రించారు. సాయంత్రం 5 గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని రథంలో వుంచి పూజలు చేసిన అనంతరం ఆలయకమిటీ అధ్యక్షులు బసవరాజు శివనామస్మరణతో రథోత్సవాన్ని ప్రారం భించారు. యువకులు రథోత్సవం ముందు నంది కోళ్లతో నాట్యం చేశారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి అమవాస్య మరుసటిరోజున కన్నులపండువగా నిర్వహించే ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండే కాక కర్ణాటక నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహారెడ్డి, కమిటీ అధ్యక్షులు బసవరాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ, ప్రసాద వినియోగం గావించారు. ఈ రథోత్సవంలో ఉడేగోళం సహకార సంఘం మాజీ అధ్యక్షులు జయణ్ణ, టెంకాయల మల్లికార్జున, ధరణేష్, మహానంది, కూల్ డ్రింక్ అప్పాజి, మాజీ జడ్పీటీసీ అప్పాజి, పృథ్వీ, గోవిందప్ప, ఉలుగప్ప, కిష్టప్ప తదితర ప్రముఖులు పాల్గొన్నారు. రథోత్సవం అనంతరం గురువారం నుండి 10 రోజుల పాటు పశు వుల జాతర కూడా జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో అర్బన్ సీఐ జయానాయక్ తన సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రబీ పంట నమోదు రికార్డులను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్** :మండలంపరిధిలోని కొర్ర పాడు గ్రామంలో సాగుచేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలను జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, గ్రామంలో అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు.. వ్యవసాయ శాఖ కమిషనరేట్ నుంచి తనిఖీకి వచ్చిన రికార్డులను పొలంలోకి వెళ్లి సూపర్ చెక్ యాప్ ద్వారా తనిఖీ చేశారు. తర్వాత రైతులతో మాట్లాడుతూ వేరుశనగ మరియు మొక్కజొన్న మరియు వరి దిగుబడులను గురించి ఆరా తీశారు. రబి వరి ప్రస్తుతం నెలరోజుల పైరు దశలో ఉన్నదని మొక్కజొన్న ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చుచున్నదని రైతులు తెలియజేశారు అదే విధంగా వేరుశనగ గుజరాత్ గోల్డ్ మరియు కె6 రకములను సాగు చేస్తున్నామని కే-6 రకమును 7000 రూపాయలతో క్వింటాల్ ను కొనుగోలు చేయుచున్నారని తెలియజేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి ఎం శ్యామ్ సుందర్ రెడ్డి




రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ బాబు, విఆర్వో నాగరాజు, సెరికల్చర్ అసిస్టెంట్ ఉష, గ్రామ రైతులు ఆరేటి రామకృష్ణ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**రాప్తాడు మేజర్ న్యూస్** :పంట సాగు చేస్తే ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అల్తాఫ్ అలీ ఖాన్ రైతులకు సూచించారు . మండల పరిధిలోని గంగలకుంట గ్రామంలో ఈ పంట నమోదు చేసిన పంట పొలాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులందరికీ



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడానికి ఈ పంట నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా రైతు సేవా కేంద్రంలో ప్రతి ఒక్క రైతు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య వ్యవసాయ శాఖ సిబ్బంది గిరి తదితరులు పాల్గొన్నారు .

# రోగులను తరిమేస్తున్నారు..!!

**డిస్చార్జ్ అవ్వకముందే నివేదికల అందజేత**
**తుంగలోకి తొక్కుతున్న నిబంధనలు**
**వారికి వత్తాసు పలుకుతున్న అవుట్ పోస్ట్ పోలీసులు**
**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణం**




**అనంతపురం, మేజర్ న్యూస్** :రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. వీటిలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం కనేకల్లు మండలం క చెందిన సిద్ధప్ప అనే రోగి వైద్య చికిత్సల నిమిత్తం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరారు. ఈ నేపథ్యంలో అతను మంగళవారం ఆసుపత్రి పరిధిలోని మేల్ సర్జికల్ వార్డు 5 నుంచి డిశ్చార్జ్ అయినట్లుగా నివేదికలను సంబంధిత సిబ్బంది అందించారు. అతను తాను ఆసుపత్రి నుంచి వెళ్ళను మహాప్రభో అంటే వినకుండా కనీసం రోగి ఉన్నాడా లేదా అనే ఇంగిత జ్ఞానాన్ని కూడా మరిచిపోయిన అక్కడి సిబ్బంది ఆసుపత్రి నుంచి వెళ్ళిపోయాడు అంటూ ఆసుపత్రి పరిధిలో ఉన్న అవుట్ పోస్ట్ కు వారు ఇంటిమేషన్ అందించారు. రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడైనా కూడా సాధారణంగా ఆసుపత్రి నుంచి వెళ్లిన అనంతరం సదరు రోగి వెళ్లిపోయాడని వాటికి సంబంధించిన నివేదికలను ఆయా అధికారులకు అందించడం ప్రధాన నిబంధన కానీ ఇక్కడి సిబ్బంది తమ ఓవరాక్షన్ కారణంగా కనీసం రోగి ఉన్నాడా లేదా అనే జ్ఞానాన్ని కూడా మరిచిపోయి అతను డిశ్చార్జ్ వెళ్లిపోయాడని నివేదికలు అందిస్తున్నారు.

**వారికి వత్తాసు పలుకుతున్న అవుట్ పోస్ట్ పోలీసులు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అవుట్ పోస్ట్ పోలీసులు ఇక్కడి సిబ్బందికి తానా అంటే తందానా అంటూ వారికి వత్తాసు పలుకుతూ నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి ఇష్టానుసారమైన వ్యవహారంతో నిబంధనలకు పాత్ర వేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలో భాగంగా తిలాపాపం తలా పిడికెడు అన్న వ్యవహారం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ఇక్కడి సిబ్బంది వ్యవహారానికి రోగులు తీవ్ర అవస్థలు పడే దౌర్భాగ్యం ఏర్పడింది. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో..

**తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించండి. :-సీఈఓ**



**కుందుర్పి మేజర్ న్యూస్** మండల కేంద్రంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పరిషత్ సీఈఓ బుధవారం సంద ర్శించారు. నియో జకవర్గంలో లోకల్ ట్రైనింగ్ సెంటర్ గా పేరుపొందిన కుందుర్పి గ్రామపంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతిరోజు తడి పొడి చెత్తను వేరువేరుగా ట్రై సైకిల్, ఆటోలో తీసుకొచ్చి సంపద తయారీ కేంద్రంలో వాటి కేటాయించిన తొట్టిలలో వేసి వర్మి కంపోస్ట్ ను తయారు చేయాలని దాన్ని ప్లాస్టిక్ కవర్లతో వేరు వేరు చేసి రైతులకు విక్రయించాలని స్థానిక అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు ఎంపీడీవో లక్ష్మి శంకర్ డిప్యూటీ ఎంపీడీవో నరసయ్య సీనియర్ నాయకులు వంశీకృష్ణ జూనియర్ సహాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి మండల రిసోర్స్ పర్సన్ నాగేంద్ర పారిశుద్ధ కార్మికులు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోటిపిలో రీసర్వే తనిఖీ చేసిన ఆర్డీఓ

**హిందూపురం మేజర్ న్యూస్** హిందూపురం మండలం కోటిపి గ్రామంలో 4వ దశ రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్‌ను పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ సమీక్షించారు. ఫీల్డ్ సిబ్బందికి రైతులకు రోజు ముందు ప్రియర్ నోటీసు జారీ, పారదర్శకత, మార్గదర్శకాలను ఆదేశించారు.రైతులతో మాట్లాడి సమస్యలు విని, సందేహాలు తీర్చి రీసర్వే పద్ధతి వివరించారు. ఈ కార్యక్రమలలో తహసీల్దార్, ఎంఎస్, ఆర్ఐ, వీఎస్‌లు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.



# ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల సడలింపు అందించండి

## జిల్లా కలెక్టర్ను కోరిన మైనార్టీ ఉద్యోగులు



అనంతపురం, మేజర్ న్యూస్ : "పవిత్ర రంజాన్ మాసం" సందర్భంగా జిల్లా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం మైనార్టీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 1 గంట కాల పరిమితిని సడలింపు కోరుతూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ (ఆల్ మేవా) అసోసియేషన్ సంఘం తరపున వినతి పత్రాన్ని అందించారు. ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే ముస్లిం మైనారిటీ ఉద్యోగులు నెల రోజులు పాటు భక్తిశ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు నమాజు ప్రార్థనలు చేపట్టే క్రమంలో వారికి 1 గంట సేపు సమయాన్ని ప్రార్థనలునిర్వహించుకునేందుకు ప్రభుత్వం సడలింపును జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సర్కులర్ మోమో నంబర్.1638458/జీఏడి ఓ 1/ పోల్/1/2026 తేదీ 9 -2 -2026. మేరకు జిల్లాలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఔట్సోర్సింగ్ మరియు కాంటాక్ట్ ఉద్యోగులు స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డ్ ఉద్యోగ సిబ్బంది కి ఆయా కార్యాలయాలు అలాగే పాఠశాలల నుండి ముగింపు సమయానికి ఒక గంట ముందుగా బయలుదేరడానికి అనుమతి అంగీకరించబడిందని తెలియజేసుకుంటున్నాము. పై తెలిపిన విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలని తమరి ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకొని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆదేశాలు అమలు అయ్యే విధంగా కృషి చేయాలని విన్నవించు కొనుచున్నాము.

పవిత్ర రంజాన్ మాసం లో ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు సజావుగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా దోహదపడాలని కోరుతున్నాం. మరి ముఖ్యంగా జిల్లాలోని అన్ని మసీదుల వద్ద మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ , త్రాగునీటిసరఫరా, పారిశుద్ధ్య పనులు, ట్రాఫిక్ సడిలింపు తదితర ఏర్పాట్ల చర్యలను తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వినతి పత్రంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు కచ్చితంగా అమలు అవుతాయని మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షా వలి రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్, పబ్లిసిటీ సెక్రటరీ అక్రమ్, ఫైనాన్స్ సెక్రటరీ దౌలా, అడ్వైజర్ లు మహబూబ్ బాషా, జిలాన్ దూద్ పీర్ తదితరులు వినతి పత్రాన్ని సమర్పించారు.

# రుతుస్రావం లోపంతో మహిళకు క్యాన్సర్

## కిమ్స్ సవీరలో విజయవంతంగా చికిత్స

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రుతస్రావం సరిగా లేని ఓ 42 ఏళ్ల మహిళకు జన్యుపరమైన కారణాలతో క్యాన్సర్ బయటపడింది. గర్భాశయ ముఖద్వార (సర్వికల్) క్యాన్సర్‌ను గుర్తించిన అత్యంత అరుదైన క్యాన్సర్ కు చికిత్సను అందించిన కిమ్స్ సవీర హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డా. గీతారాణి వెల్లిడించారు. కర్నాటకలోని బళ్లారి ప్రాంతానికి చెందిన 42 ఏళ్ల మహిళ మూడు నెలలగా యోని నుండి తెల్లటి స్రావం వస్తోందని కానీ ఎటవంటి దుర్వాసన, దురద, నొప్పి, రక్తస్రావం వంటి లక్షణాలు లేవని చెప్పారు. కాగా ప్రాథామికంగా బయట చేసిని స్కాన్ పరీక్షల్లో గర్భాశయ ముఖద్వారం నుంచి ఉద్భవించినట్లు అనుమానాస్పద గడ్డ కనిపించగా, గర్భాశయం మరియు అండాశయాలు సాధారణంగానే ఉన్నట్లు వెల్లడయ్యాయి. బాధితురాలికి చిన్ననాటి నుంచే రుతుస్రావం రాలేదని, గతంలో చేసిన హార్మోన్ పరీక్షల్లో ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్ స్థాయిలు సాధారణంగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. లైంగిక లక్షణాలు పూర్తిగా అభివృద్ధి చెందినప్పటికీ, నెలసరి నొప్పులు లేదా మూత్ర, పేగు సంబంధిత సమస్యలు లేవని పేర్కొన్నారు. ఇక్కడ చేసిన పరీక్షల్లో యోని చివర మూసుకుపోయినట్లు గుర్తించబడటంతో సాధారణ సర్వికల్ పరీక్షలు, బయాప్సీ చేయడం సాధ్యం కాలేదన్నారు. యోని మరియు మలద్వార పరీక్షల్లో సుమారు 6 ఐ 6 సెం.మీ పరిమాణంలో గట్టిగా ఉన్న గడ్డ కనిపించిందన్నారు. క్యాన్సర్ అనుమానం నేపథ్యంలో ఆంకాలజీ నిపుణులతో కలిసి సర్జరీ చేయాలని నిర్ణయించాం. అనంతరం రోగిణికి రాడికల్ హిస్టెరెక్టమీతో పాటు రెండు వైపులా పెల్విక్ లింఫ్ నోడ్ల తొలగింపు శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో గర్భాశయ ముఖద్వారంలో 5--6 సెం.మీ పరిమాణంలో ఫంగేటింగ్ గడ్డ కనిపించగా, అండాశయాలు మరియు ఫాలోపియన్ ట్యూబులు సాధారణంగానే ఉన్నాయని చెప్పారు. గర్భాశయాన్ని పరిశీలించగా పనిచేసే ఎండోమెట్రియల్ గది లేకపోవడం గుర్తించబడింది. లింఫ్ నోడ్లకు వ్యాప్తి లేనట్లు వెల్లడైంది. గర్భాశయంలో ఎండోమెట్రియం అత్యంత స్వల్పంగా ఉండటం వల్లే రోగిణికి జీవితకాలం రుతుస్రావం రాలేదని వైద్యులు వివరించారు. ఇది సాధారణంగా కనిపించే ఎంఆర్‌కేఎచ్ సింద్రోమ్ కాదని, మహిళల గర్భాశయ అభివృద్ధిలో వచ్చే అరుదైన లోపమని డా. గీతా రాణి వివరించారు." ప్రాథమిక రుతుస్రావ లోపం, మూసుకుపోయిన యోని, ఎండోమెట్రియల్, అలాగే సర్వికల్ క్యాన్సర్ ఒకేసారి కనిపించడం అత్యంత అరుదైన విషయం. బయాప్సీ చేయలేని పరిస్థితుల్లో సరైన నిర్ణయం తీసుకోవడం పెద్ద సవాలే," అని ఆమె అన్నారు. ఈ ఘటన ద్వారా జన్యుపరమైన ప్రసూతి వ్యవస్థ లోపాలు ఉన్న మహిళలలో కూడా గైనకాలజీ క్యాన్సర్ల పట్ల అధిక అప్రమత్తత అవసరమని, ఇలాంటి సంక్లిష్ట కేసుల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి రావడం కీలకమన్నారు.

# రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే.. భవిష్యత్తు ఎడారే?

**రాయలసీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుంటే.. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు నోరు మెదపరా? రాయలసీమ ఎత్తిపోతల పథకం, హంద్రీనీవా ప్రాజెక్టులు పూర్తి చేయాలని వైయస్ ఆర్ సిపి ఉద్యమాలకు శ్రీకారం వైసిపి అనంతపురం జిల్లా నేతలు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే.. భవిష్యత్తు ఎడారిగా మారే ప్రమాదం ఉందని.... ముఖ్యమంత్రి చంద్రబాబుకు... రాయలసీమ ప్రయోజనాలు.. వైఎస్ఆర్సిపి ఉద్యమాలకు స్వీకారం చెడుతుందని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా నేతలు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయకర్తలు విశ్వేశ్వరరెడ్డి, శైలజానాథ్, తలారి రంగయ్య, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ వాసిగా ఉండి ఇక్కడి ప్రయోజనాలు కాపాడడంలో విఫలమవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరిస్తుంటే చంద్రబాబు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కర్ణాటకలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచుతున్నా చంద్రబాబు పట్టించుకోవడం లేదని, రాయలసీమకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు.రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు శ్రీశైలం ప్రాజెక్టే ఆధారమని, హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభిస్తే వాటిని పూర్తి చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిది అని తెలిపారు.వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు సామర్థ్యంను 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కులకు పెంచి రోజుకు 4 టీఎంసీలు తరలించారన్నారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులతో పాటు ఉన్న ప్రాజెక్టుల సామర్థ్యాన్ని కూడా పెంచుకుంది. పాలమూరు రంగారెడ్డి, దిండి వంటి ప్రాజెక్టులు నిర్మించారనీ,శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి 788 అడుగులకే తెలంగాణ ప్రభుత్వం నీటిని తోడేస్తున్నా చంద్రబాబు అడ్డుకోలేకపోయారనీ విమర్శించారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ముందు చూపుతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని,పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 80 వేల క్యూసెక్కులకు పెంచిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.రాయలసీమ లిఫ్ట్‌కు సంబంధించి ఎన్జీటీ అభ్యంతరాలు చెప్పినా అది కొత్త ప్రాజెక్టు కాదని.. పోతిరెడ్డిపాడులో భాగమేనని సమాధానం ఇచ్చి రూ.990 కోట్లు ఖర్చు చేశారన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు జరిగాయనీ, చంద్రబాబు సీఎం అయ్యాక పనులు ఆగిపోయాయన్నారు.ఎన్జీటీ అనుమతి లేకపోవడంతో రాయలసీమ లిఫ్ట్ పనులు ఆపేశారని అంతా అనుకున్నారు. కానీ ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం కోసం చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకన్ని ఆపేయించానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు.. రేవంత్ రెడ్డి మాటలను ఖండిస్తారనుకుంటే దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. 20 టీఎంసీల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరమా? అని ప్రశ్నించేలా చంద్రబాబు మాట్లాడడం దురదృష్టకరం అన్నారు.శ్రీశైలం నుంచి 800 అడుగుల నుంచే నీటిని తీసుకెళ్లకపోతే రాయలసీమ ఎడారిబారిన పడుతుందన్నారు.శ్రీశైలం ప్రాజెక్ట్‌కు వరద పారే 40 రోజుల సమయంలోనే 40 టీఎంసీలు తీసుకురావాలనీ, అందుకు అనుగుణంగా హంద్రీనీవా సామర్థ్యంను 11 వేల క్యూసెక్కులకు పెంచాలని డిమాండ్ చేశారు.బడ్జెట్‌లో హంద్రీనీవాకు రూ. 2400 కోట్లు కేటాయించాం అంటున్నారనీ,. ఈ నిధుల్లో సగం ప్రాజెక్ట్ నిర్వహణకే సరిపోతాయన్నారు. హంద్రీనీవా 34, 35 ప్యాకేజీలు తక్షణం పూర్తి చేయాలనీ, డిస్ట్రిబ్యూటర్ల నిర్మాణం చేపట్టాలనీ డిమాండ్ చేశారు.ఇప్పటికే తుంగభద్ర నుంచి నీళ్లు తక్కువగా వస్తున్నాయి. ఇలాంటి సమయంలో కృష్ణా జలాలను అధికంగా తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.రాయలసీమలో సాగునీటి సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడుతుందని తెలిపారు.రాయలసీమలోని ప్రజాప్రతినిధులు మాపై విమర్శలు చేయడం మాని సీమ ప్రయోజనాల కోసం సీఎంపై ఒత్తిడి తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చర్యలతో రాయలసీమకు అన్యాయం జరుగుతోందని, మన వానిని వినిపించకపోతే భవిష్యత్ తరాలకు నష్టం వాటిలోతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత ప్రజలకు జలవనరుల విషయంలో చైతన్యంవంతుల్ని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడం వల్ల రాయలసీమ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని, రాష్ట్ర, రాయలసీమ ప్రయోజనాల విషయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో రాజీ పడి చంద్రబాబు ద్రోహం చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం ఎందుకు పనికొస్తుంది? అనేలా చంద్రబాబు మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 780 అడుగుల నుంచే నీళు తరలిస్తుందన్నారు.రాయలసీమ ప్రజలను చంద్రబాబు మభ్యపెడుతున్నాడనీ విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హంద్రీనీవా సామర్థ్యం పెంచితే చంద్రబాబు వచ్చాక మళ్లీ తగ్గించడం ద్రోహమే అన్నారు.రాయలసీమ నీటి అవసరాలు తీర్చేలా ప్రభుత్వ విధానాలు, నిధుల కేటాయింపులు కోసం ఉద్యమిస్తామని తెలిపారు.



# ధర్మవరం పట్టణంలో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం

## హరీష్ బాబు



**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వీధి పరిధిలో డ్రైనేజీ కాలువల్లో మట్టి పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తొగటవీర సంఘం అధ్యక్షులు గుద్దేటి రాము, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు . ఈ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, స్థానిక శానిటరీ అధికారులతో కలిసి బుధవారం ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి, మధ్యాహ్నం లోపే శుభ్రపరిచే పనులను పూర్తిచేయించారు. దీంతో నిలిచిపోయిన మురుగునీరు సాఫీగా ప్రవహించేలా చేసి, దుర్వాసన సమస్యకు తక్షణ ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని హరీష్ బాబు తెలిపారు.

# వైసీపీ జిల్లా కార్యాలయం పరిశీలన



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని అది మాకు సంబంధం లేదుహెచ్ఎల్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి, తలారి రంగయ్య, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, ఇతర నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన నిర్మాణ సామగ్రిని పరిశీలించారు. మెటీరియల్‌ను కూడా అక్కడి నుంచి తీసుకెళ్లినట్లు గుర్తించారు. సుమారు రూ.30 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు నాయకులు తెలియజేశారు.

## నగరపాలక సంస్థ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంత నగర పాలక సంస్థలో పనిచేస్తున్న... కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.. ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ ఓ ఆనందును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో 60 ఏళ్ల వయస్సు పైబడిన కార్మికులను విధుల నుండి తొలగించడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా అదే వృత్తిని నమ్ముకుని సేవలందించిన కార్మికులను ఎటువంటి రిటైర్మెంట్ ప్రయోజనాలు లేకుండా విధుల నుండి తొలగించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ కుటుంబాలకు తక్షణమే ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. 60 ఏళ్లు పైబడిన వర్కర్లను తొలగించడం వల్ల మిగిలిన కార్మికులపై పని భారం పెరుగుతుందని, వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే ఒకవైపు కుటుంబాలకు భరోసా కలుగుతుందని, మరోవైపు పని భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు డాక్టర్ ఎస్.కే. తిరుపాల్, ఉపాధ్యక్షుడు కేఆర్ సురేష్, ఖజాంచి ఎం. ఓబులేసు, జూటూరు వెంకటేశులు, వెంకట నరసయ్య, శశిభూషణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల వెన్నుపోటు బడ్జెట్‌ను నిరసిస్తూ 23న నిరసనలు

### రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో రైతులకు ఒరిగిందేమీ లేదని, పైగా తీవ్ర నిరాశపరిచిందని జ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున ఆరోపించారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు డి. చిన్నప్ప యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం, ఫిబ్రవరి 14న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లు రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యాయని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, రైతులను అప్పుల బారిన పడేలా చేసే విధానాలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ, విత్తన రాయితీ, పంటల బీమా, వడ్డీ రాయితీ, సాగునీటి ప్రాజెక్టులు, ప్రకృతి విపత్తుల పరిహారం, ధరల స్థిరీకరణ వంటి కీలక అంశాలకు సరైన నిధులు కేటాయించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వాల వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నదన్నారు. ఎరువులు, పురుగుమందులపై సబ్సిడీలు తగ్గించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూరియా అందుబాటులో లేక రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. పీఎం కిసాన్ పథకాన్ని రూ.6 వేల నుంచి రూ.12 వేలకు పెంచుతామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల అందించాలని డిమాండు చేశారు. రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక విధానాలను అవలంబించి నందుకు నిరసనగా ఈ నెల 23న జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు పిలుపు నిచ్చారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, రవీంద్ర, చికెన్ బాషా, వీరనారప్ప పాల్గొన్నారు.



## నేడు ఛత్రపతి శివాజీ 399వ జయంతి వేడుకలు

### జాతి సమైక్యతకు ప్రతీక శివాజీ మహారాజ్

### హరీష్ బాబు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గురువారం సాయంత్రం హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సత్యన్న సేన ఆధ్వర్యంలో మహా శోభాయాత్రను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ శోభాయాత్ర ధర్మవరం పట్టణంలోని చౌడమ్మ గుడి, గాంధీనగర్ ప్రాంతం నుంచి ప్రారంభమై కాలేజీ సర్కిల్ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... ఛత్రపతి శివాజీ మహారాజ్ కులం, మతం, వర్గం, ప్రాంతం, భాష అనే భేదాలు లేకుండా జాతి సమైక్యత, దేశ సమగ్రత, ధర్మ పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడిగా ఆయన నిలిచారని చెప్పారు. అటువంటి మహానుభావుడి జయంతినీ ఘనంగా నిర్వహించడం ప్రతి భారతీయుడి బాధ్యతగా తీసుకోవాలన్నారు. గురువారం సాయంత్రం నిర్వహించే శోభాయాత్రలో ధర్మవరం నియోజకవర్గంలోని యువత, మహిళలు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో నైట్ వాచ్మెన్ నరసింహులు మృతి

**చిలమత్తూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మండల్ రిసోర్స్ సెంటర్ (ఎమ్మార్సీ)లో నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న పాతచామలపల్లి కి చెందిన గుడిబండ నరసింహులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. చాలా కాలంగా ఎమ్మార్సీలో పనిచేసిన ఆయన మృతి ఉపాధ్యాయ వర్గాల్లో విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న ఎంఈఓ సల్మాన్ రాజ్, రిటైర్డ్ ఎంఈఓ కలీముల్లా, ఉపాధ్యాయులు అలీముల్లా, శ్రీనివాసులు, ముత్యాలప్ప, లక్ష్మీపతి, వెంకటేష్, కృష్ణమూర్తి, పురుషోత్తంరెడ్డి, సత్యప్రియ, హనుమంతప్ప, కిష్టప్ప తదితరులు ఆయనకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## 1వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు కొట్నూర్ గ్రామం ఒకటో వార్డులో ప్రజలకు ప్రమాదకరంగా మారిన నాసిరక విద్యుత్ స్తంభం తొలగించి, వాటి స్థానంలో అధిక సామర్థ్యం గల కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల భద్రత పెరగడంతో పాటు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడిందనీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, వార్డు టిడిపి అధ్యక్షులు రాజు , విద్యుత్ అధికారులు రాయుడు, స్టోర్ డీలర్ నాగభూషణ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వర్క్‌మాస్టర్ 105 ట్రాక్టర్‌ను ఆవిష్కరించిన న్యూ హాలండ్..

### హెచ్‌విఏసి క్యాబిన్‌తో అన్ని కాలాలకు అనుకూలం..

**అనంతపురం మేజర్ న్యూస్ :** సిఎన్‌హెచ్ బ్రాండ్ అయిన న్యూ హాలండ్, హెచ్‌విఏసి క్యాబిన్‌తో కూడిన వర్క్‌మాస్టర్ 105 ట్రాక్టర్‌ను విడుదల చేసింది. ఇది వారి హై హార్స్‌పవర్ ట్రాక్టర్ల పోర్ట్‌ఫోలియోలో సరికొత్త జోడింపు అని సిఎన్‌హెచ్ ఇండియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ నరీందర్ మిట్టల్ తెలిపారు. న్యూ హాలండ్ యొక్క 106 హెచ్‌పి ట్రాక్టర్ శ్రేణిలో వచ్చిన ఈ కొత్త వేరియంట్... అన్ని వాతావరణాలకు అనుకూలమైన ఆపరేటర్ సౌకర్యాన్ని, అధునాతన పనితీరు ఫీచర్లను అందిస్తుంది. కఠినమైన వ్యవసాయ పరిస్థితుల్లో సౌలభ్యం, మన్నిక మరియు ఉత్పాదకతకు ఇది కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందన్నారు.

106 హెచ్‌పి శక్తి, 3.4-లీటర్ ఎఫ్‌పిటి (ఫియట్ పవర్‌ట్రెయిన్ టెక్నాలజీస్) ట్రెమ్ 4 ఇంజిన్‌తో పనిచేసే వర్క్‌మాస్టర్ 105... తక్కువ ఆర్‌పిఎమ్ వద్ద కూడా అద్భుతమైన పనితీరును, ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుందని తెలిపారు. హెచ్‌విఏసి క్యాబిన్‌తో వచ్చే ఈ కొత్త వేరియంట్... ఆరు రూఫ్ వెంట్లతో కూడిన హీటింగ్ మరియు ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ ద్వారా అన్ని కాలాలలోనూ రైతులకు సౌకర్యాన్ని అందిస్తుంది. ఇది శబ్దం లేని వాతావరణాన్ని అలసట లేకుండా పనిచేయడానికి గాలి నింపిన సస్పెన్షన్ సీటును కలిగి ఉంటుంది. అలాగే ఇందులోని న్యూమాటిక్ రివర్సిబుల్ ఫ్యాన్’... దుమ్ము ఎక్కువగా ఉండే పంట కోత తర్వాత పరిస్థితుల్లో అంతరాయం లేకుండా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా వరి కోత తర్వాత గడ్డిని కట్టలుగా కట్టే పనుల్లో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మన ప్రాంతీయ రైతులకు హై-హెచ్‌పి ట్రాక్టర్ అనుభవాన్ని పునర్నిర్వచించే శక్తి, పనితీరు మరియు అన్ని కాలాలకు తగిన సౌకర్యాన్ని ఇది అందిస్తుందని పేర్కొన్నారు.




## తిమ్మలాపురం బి హెచ్ రాయుడు కుటుంబం హేమావతి సిద్ధేశ్వర స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం తిమ్మలాపురం బీ హెచ్ రాయుడు కుటుంబం హేమావతి సిద్ధేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో సిడిమా ను ఉత్సవంలో హెచ్. హరీష్ పవిత్ర దంపతుల కుమారుడు చిన్నారి రాయుడు ధృవ స్వామి సన్నిధి వద్ద ఉన్న యాచకులు, సాధువులకు ఉదయం అల్పాహారం, తాగునీరు అందజేశాడు. అన్నదానం మహా పుణ్యం అని భావిస్తారు. ఈ సందర్భంలో యాచకులు, సాధువులు తమ ఆకలి బాధను అర్థం చేసుకొని ఇలా ఉదయాన్నే ఆహారం అందించినందుకు ఎక్కడ ఉన్న స్వాములు ఆనందం వ్యక్తం చేశారు. మా ఆకలి తీర్చిన ఈ చిన్నారి ధృవ కు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి” అని వారు హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. కొంతమంది సాధువులు చిన్నారిని ఆశీర్వదించారు బీ హెచ్ రాయుడు కుటుంబం అన్నదానం చేసి మానవత్వం చాటుకున్నారు.



# హిందూపురంలో అభివృద్ధికి బాటలు వేయనున్న బాలయ్య!

పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్న ఎమ్మెల్యే రహదారులు, విద్యుత్, నీటి సౌకర్యాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేయనున్న బాలయ్య



**హిందూపురం మేజర్ న్యూస్:** పద్మభూషణ్ నందమూరి భాలకృష్ణ రెండు రోజుల పర్యటనలో లేపాక్షి, హిందూపూరు మండలాల్లో రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్, నీటి సౌకర్యాలు, విద్యా సంస్థలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రూ .3.5 కోట్లతో బి టి రోడ్లు, రూ .8 కోట్లతో పట్టుగుళ్ల మార్కెట్, రూ.1.25 కోట్లతో హాస్టల్,నేడు లేపాక్షి మండలం మానేపల్లి నుంచి గౌరిగానపల్లి వరకు రూ.2 కోట్ల 60 లక్షలతో బీటీ రహదారికి భూమి పూజ,లేపాక్షి మండలం పులమతి చెరువు మరువ దగ్గర హంద్రీ నీవా జలాలకు జల హారతి, లేపాక్షి మండలం నాగేపల్లి-కొత్తపల్లి-కోడిపల్లి గ్రామాలకు రూ.3.5 కోట్లతో బీ టి రహదారికి భూమి పూజ,హిందూపూరం పట్టణంలో రూ.8 కోట్లతో పట్టుగుళ్ల మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ, హిందూపూరం మండలం కిరీకేరలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం,హిందూపూరం మండలం బాలంపల్లి మోడల్ స్కూల్‌లో రూ.1.25 కోట్లతో హాస్టల్ భవనం ప్రారంభం, ముద్దిరెడ్డిపల్లి 38వ వార్డులో రూ.10 లక్షలతో వాటర్ ప్లాంట్ ప్రారంభం,ముద్దిరెడ్డిపల్లి 36వ వార్డులో సి సి రహదారికి భూమి పూజ, హిందూపూరం రైల్వే స్టేషన్ రోడ్డు రహదారి నిర్మాణ పనుల పరిశీలన,వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.8 లక్షలతో రైతుల సౌకర్యార్థం వాటర్ ప్లాంట్ ప్రారంభం,శుక్రవారం చౌడేశ్వరి కాలనీలో నూతన భవనానికి భూమి పూజ.ఈ పర్యటనలతో అభివృద్ధి పనులు వేగవంతం అవునన్నాయి.

# సంస్కృతి కళాశాలకు దక్కిన ఎడ్యుకేషన్ లీడర్షిప్ అవార్డు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ కు 2026 విద్యా సంవత్సరానికి ఎడ్యుకేషన్ లీడర్షిప్ అవార్డు లభించినట్టు కళాశాల యాజమాన్యం తెలిపింది. దక్షిణ భారతదేశంలో ఈ కేటగిరీలో అవార్డు పొందిన ఏకైక విద్యా సంస్థగా సంస్కృతి కళాశాల నిలిచిందని, నాణ్యమైన బోధనతోపాటు ఆధునిక సాంకేతిక విద్య, స్టార్టప్ ఒ ఇన్నోవేషన్ కార్యక్రమాలు, పరిశ్రమల అవసరాలు అనుగుణమైన శిక్షణతో విద్యార్థులను భవిష్యత్తుకు తమ కళాశాల సిద్ధం చేస్తుందని యాజమాన్యం తెలిపింది. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సాయి ప్రుడెంట్ స్కాలర్షిప్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు పాటు తమ కళాశాల ఉచితంగా విద్యను అందిస్తోందన్నారు. ఈ విజయం విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు సంస్కృతి కుటుంబం అందరి సమిష్టి కృషికి నిదర్శనం అన్నారు.




# మోద గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం

## బోరు మరమ్మతులకు హామీ



**పరిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మోద పంచాయతీలోని ఎస్సీ కాలనీలో పరిశుభ్రత కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర పాల్గొని, సచివాలయం స్వీపర్లతో కలిసి గ్రామంలోని రోడ్లు మరియు డ్రైనేజీలను శుభ్రం చేయించారు. అలాగే సేకరించిన పొడి చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతిరోజూ రోడ్లు, డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంచాలని స్వీపర్లకు నాగేంద్ర సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు.అలాగే మోద పంచాయతీ పరిధిలోని పుట్టాగుర్లపల్లి గ్రామంలో సుజల స్రవంతి పథకం కింద ఏర్పాటు చేసిన బోరు పనికిరాకపోవడంతో గ్రామ ప్రజలు పంచాయతీ కన్వీనర్ నాగేంద్రను సంప్రదించారు. దీనిపై వెంటనే స్పందించిన నాగేంద్ర, పంచాయతీ సెక్రటరీ తిప్పన్న , క్లస్టర్ ఇంచార్జ్ రామాంజి కలిసి, మంత్రి వర్యులు సవితమ్మ గారి ఆదేశాల మేరకు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.త్వరితగతిన బోరును మరమ్మతు చేసి గ్రామ ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# విద్యుత్ వైర్ల తొలగింపునకు చర్యలు చేపట్టండి

- మంత్రి గొట్టిపాటికి శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి.
- తక్షణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశాలు.

**మడకశిర, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నివశిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి అత్యంత ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ లకు చెందిన పేదవారు నివసిస్తున్నారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, డిస్కాములు వసూలు చేసే షిఫ్టింగ్ ఛార్జీలను పేదవారు భరించలేరని, ప్రభుత్వమే ప్రత్యేకంగా జోక్యం చేసుకుని ఈ పనులను ప్రభుత్వ ఖర్చుతో చేయాలని ఆయన మంత్రి కి విజ్ఞప్తి చేశారు. గతంలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగాయని మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి వెళ్లే పాత 11కేవీ, 33కేవీ లైన్లపై ప్రత్యేక సర్వే చేయాలని, అవసరమైన ప్రదేశాల్లో ప్రభుత్వ నిధులతో పాత విద్యుత్ స్థంభాలను విద్యుత్ తీగలను తక్షణమే మార్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన మంత్రి ని కోరారు. ఈ మేరకు సమస్యకు సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అందించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన మంత్రి తక్షణ చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో దశాబ్దాల తరబడి మడకశిర నియోజకవర్గంలో పేరుకుపోయిన దీర్ఘకాల సమస్యకు పరిష్కార మార్గం ఏర్పడనుంది. నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గ పేదవారి సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది.



# మండలం సహకార సంఘం బ్యాంక్ అధికారుల నిరసన సమ్మె



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కేంద్రంలోని సహకార బ్యాంక్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు ఉద్యోగస్తులు జీవో నెంబర్ 35 వెంటనే ఆయన పరిచాలి 5 సంవత్సరాలు ఒకసారి జీతాలను పెంచారు ఉద్యోగస్తులు డ్యూటీ పద్దులు రద్దు చేయాలి, ఇతర అంశాలపై సహకార సంఘం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె నిర్వహించారు ఈ సమ్మె కార్యక్రమంలో డివిజనల్ సెక్రెటరీ బి భోజన్న అగలి ఏ పీ సి ఎస్ సీఈవో అమలాపురం సీఈవో మంజునాథ్ రోళ్ళ సీఈవో హనుమంతరాయప్ప మందలపల్లి సీఈవో కే రాజన్న మడకశిర సీఈవో సురేష్ రాయల్ సహకార సంఘం బ్యాంక్ సిబ్బంది గుడిబండ మండలం లోని స్థానిక సహకార బ్యాంక్ ముందు ఈ నిరసన సమ్మె కు పిలుపునిచ్చారు.

# బాలయ్య పర్యటించే స్థలాలను పరిశీలించిన వ్యక్తిగత కార్యదర్శులు



**లేపాక్షి మేజర్ న్యూస్ :** నేడు లేపాక్షి మండలంలో నందమూరి బాలకృష్ణ పర్యటన సందర్భంగా పర్యటించే ప్రదేశాలను ఆయన వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర , వీరయ్య, బాలాజీ , లేపాక్షి మండల అధ్యక్షులు అభిలాష్ గారు పర్యవేక్షించారు. మానేపల్లి లో కర్ణాటక సరిహద్దు వరకు, మరియు గౌరిగానపల్లికి బీటీ రోడ్డు కు భూమి పూజ కార్యక్రమం, తరువాత పులమతి లో హంద్రీనీవా జలాల ద్వారా పులమతి చెరువు నిండిన సందర్భంగా గంగపూజ కార్యక్రమం, తరువాత కోడిపల్లి పంచాయతీ నాగేపల్లి గ్రామానికి మరియు కొత్తపల్లి గ్రామానికి భూమి పూజ కార్యక్రమాల కొరకు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి, పులమతి, కోడిపల్లి పంచాయతీల నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వీఆర్ఏ మృతి..

## ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వం..



**లేపాక్షి మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మండల పరిధిలోగల మానేపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ వ్యక్తి బాబు మంగళవారం రాత్రి మృతి చెందాడు, ఈ విషయాన్ని తెలుసుకున్న తాహసిల్దార్ సౌజన్య లక్ష్మి , రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించారు ప్రభుత్వం వెంటనే 25వేల రూపాయల నగదును అందించాలని తాహసిల్దార్ కు సూచించారు ఈ విషయమై ఆమె రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల , వీఆర్వో సురేష్ ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు ,

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు.. .



**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలో కంచి సముద్రం కు వెళ్లే ప్రధాన రహదారిపై సిమెంట్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది ఉదయం ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు , ఈ ప్రమాదంలో కంచి సముద్రం గ్రామానికి చెందిన నాగేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు , ప్రథమ చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ప్రభుత్వ మద్దతు ధరతో పప్పుశనగ కొనుగోలు చేయాలి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు సిద్ధప్ప

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ డివిజన్ పరిధిలో రైతులు సాగుచేసిన పప్పు శనగను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు, మోపిడి సర్పంచ్ సిద్ధప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోపిడి సుద్దప్ప వైకాపా రైతు విభాగం నాయకులతో కలిసి స్థానిక ఏడిఏ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న ధరకు పప్పుశనగ అమ్మితే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పంటను మార్కెట్ యార్డ్ గోదాములకు చేర్చినట్లు తెలిపారు. విదేశాల నుంచి తక్కువ సుంకంతో పప్పు సెనగ దిగుమతి అవుతున్నందున వరుసగా మూడు రబీ సీజన్ల లో రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు చెప్పారు. పంట కోతలు ముగిసి రెండు వారాలు అవుతున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడమేనని విమర్శించారు. మద్దతు ధర మార్గదర్శకాలను ఇప్పటిదాకా ప్రకటించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరాకు రూ 20 వేల వరకు పెట్టుబడులు పెట్టారని, ప్రభుత్వం కనీస గిట్టుబాటు ధర కింద క్వింటా రూ. 7వేలతో పప్పుశనగ కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత వినతి పత్రాన్ని టెక్నికల్ ఏఈఓ భరత్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు ఎర్రి స్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, బసవరాజ్, కొడికి గోవిందు, బోయ సుశీలమ్మ, వడ్డే ఆంజనేయులు, శ్రీనివాసులు, మూలగిరి పల్లి ఓబన్న, మహానంది, చిదంబర, మోపిడి ప్రసాద్, ఏసీ ఎర్రి స్వామి, మహానంది, వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాధారిత ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయబడినట్లు మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి కల్పనలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో అప్లికేషన్ డెవలపర్ (వెబ్ అండ్ మొబైల్ ) మరియు కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ (వాయిస్ అండ్ నాన్ వాయిస్ ) అనే ఉచిత కంప్యూటర్ కోర్సులను మార్చి 2వ తేదీ నుండే ప్రారంభం కానున్నాయి, కావున ఈ కోర్సులకు 10వ తరగతి, ఇంటర్ పాస్, అలాగే డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా బిఏ, బీకాం విద్యార్హత కలిగిన ఆసక్తి గల యువతీ--యువకులు రేపటి నుండే నమోదు చేసుకోవచ్చని వారు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ధర్మవరం ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం విజ్ఞప్తి చేసింది. నమోదు తో పాటు మరిన్ని వివరాల కోసం91822 88465, లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను నేరుగా సంప్రదించవచ్చన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన... కోడి రామమూర్తి




**రామగిరి మేజర్ న్యూస్:** బుధవారం మండలంలోని పేరూరు గ్రామంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ వ్యవస్థాపకుడు కోడి రామ్మూర్తి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని కంటికి సంబంధించిన వ్యక్తులు అందరూ ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి 80 మంది హాజరవుగా 52 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. మిగిలినవారికి అవసరమైన ఐ డ్రాప్స్ పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి శంకర్ ఐ హాస్పిటల్ బెంగళూరు వారు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైశాలి ఆర్గనైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా వైకాపా రైతు విభాగ జనరల్ సెక్రటరీగా నియమితులైన అండేపల్లి గాజుల రామాంజనేయులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామాంజనేయులకు ఈ ఎంపికకు సహకరించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంట్రామిరెడ్డికి, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి తలారి రంగయ్యకు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్ నాయుడుకు, మండల, నియోజక వర్గ స్థాయి ముఖ్య నాయకులకు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులకు ఆయన సవినయంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల వివక్ష చూపుతున్న కూటమి ప్రభుత్వం నకు కనువిప్పు కలిగేలా, రైతుల పక్షాన, పార్టీ సహకారం తో ఉద్యమాలు చేపడతానని అన్నారు. రైతులకు న్యాయపరంగా ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రతి రాయితీ ఎరువులు, విత్తనాలను అర్హత కల్గిన ప్రతి రైతుకు అందేలా పోరాటం చేస్తానని ఆయన చెప్పారు. ఈ పదవీ నాకు భాధ్యత పెంచిందని, ఐతే నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి పని చేస్తూ, కరుడు కట్టిన పార్టీ కుటుంబ సభ్యులకు వీర విధేయుడి గా ఉండి సేవలందిస్తానని ఆయన తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రాలకు సుజలాన్, మాస్ ఎన్జీవో సంస్థ వారు మెటీరియల్ వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు (1,2,3)లో సుజలాన్ మరియు మాస్ ఎన్జీవో సంస్థ వారు అంగన్వాడి విద్యార్థులకు బుధవారం ఫ్రీ మెటీరియల్ అందజేశారు, ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమా దేవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ పెద్దన్న మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సుజలాన్ అధికారి సత్య, మాస్ సంస్థ అధికారి ప్రవీణ్ పాల్గొని విద్యార్థులకు ప్రీస్కూల్ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ ముక్తాభారత్ 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ చిన్న వయసులోనే చిన్నారులకు బాల్య వివాహాలు చేస్తే, అనారోగ్య సమస్యలు వస్తాయని, పుట్టిన పిల్లలు అనారోగ్యంగా పుడతారని వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. అలాగే బాల్య వివాహాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు. ఎవరైనా 18 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వివాహం చేస్తే వారి తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరు ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్‌లు కచ్చితంగా చేసుకోవాలి - వ్యవసాయాధికారి

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం పరిధిలో సుమారు 1850మంది రైతుల లిస్ట్ అనగా ఫార్మర్ విశిష్ట సంఖ్య లేని వారి జాబితా కేంద్రం ప్రభుత్వం విడుదల చేసిందని మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రములలో ఆయా రైతుల జాబితా అందుబాటులో ఉంచామని, రైతులకు మెసేజ్ రూపములో కూడా ఈ సందేశాన్ని పంపించారన్నారు. ఈ విశిష్ట సంఖ్య లేని రైతులకు రాబోయే రోజుల్లో, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు సరిగా వర్తించవని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం సబ్సిడీ పై అందించే వ్యవసాయ పరికరాలు, యూరియా మొదలైనవి ఈ విశిష్ట సంఖ్యతో ముడిపడి ఉంటుందని ఏఓ తెలిపారు. కావున ఈ నెలాఖరు లోపు, ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో ఇంకా ఐడి పొందని రొద్దం మండలం రైతులందరు ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ లు కచ్చితంగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు.

## బడి పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నులిపురుగుల బారిన పడకుండా ఆల్బెండజోల్ టీకాలు వేసుకోవాలి

కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర్ యాదవ్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యవంతంగా ఉండాలని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వ సూచనలు అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచనల మేరకు జాతీయ నులిపురుగుల నిర్మూల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరమని విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అని అన్నారు 1-2 సంవత్సరం లోపు పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 200ఎంజీ. అదేవిధంగా 2=19 సంవత్సరం పిల్లలకు 400 ఎంజి మాత్రలు మింగించాలన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక మానసిక ఆరోగ్యం నిరోధక శక్తి పెంపొందాలన్నా విద్యార్థినీ విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని నులిపురుగులు పిల్లలు ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని దాని వలన పోషకాహార లోపం ఏర్పడుతుందని రక్తహీనత ఆకలి వేయకపోవడం అలసట కడుపునొప్పి వికారం విరోచనాలు వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఆరు బయట మలవిసర్జన చేయరాదని వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ అంగన్వాడి సెంటర్లోని విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని తెలిపారు.

## గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా కట్టడి చేయాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని వాటిని కట్టడి చేయాలని గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, వీఆర్వో అరుణ, సచివాలయ మహిళా పోలీస్ స్వాతి తెలిపారు. బుధవారం మండలంలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి అధ్యక్షతన బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నియంత్రణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్లల భవిష్యత్తును అంధకారం చేసే బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలను బాగా చదివించి, వారిని భవిష్యత్తులో తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. బాల్య వివాహాలతో ఆడపిల్లల చదువుతోపాటు శారీరిక, మానసిక అవరోధాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చెట్టరీత్యా నేరమని గుర్తు చేశారు. బాలవివాహాలు లేని గ్రామంగా తీర్చి దిద్దుతామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఆశీర్ బాబు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు

**పెనుకొండ, మేజర్ న్యూస్:** పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో సోలార్ వెలుగులు మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. జూనియర్ కళాశాల మైదానం చుట్టూ సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు పనులు వేగవంతం అయ్యాయి. సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు పనులను మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, ఎన్డీయే కూటమి నాయకులు కలిసి సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజల సౌకర్యార్థం ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రీరాములు, అర్బన్ కన్వీనర్ రమణమ్మ, మహిళా అధ్యక్షురాలు,పట్టణ కమిటీ నాయకులు చెంద్రాయుడు, ప్రభంజన్ కుమార్, వార్డు ఇన్‌చార్జ్‌లు షౌకత్, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, షమీ, బి.ఎస్ రాము, నారాయణ నాయక్, కృష్ణ మూర్తి, మల్లికార్జున,మహిళా నాయకురాలు చంద్ర కాంతమ్మ,నాయకులు సాయి ప్రసాద్,పట్టణ బూత్ ఇన్చార్జిలు సోము, శ్యాపురం రాము, ఆంజనేయులు, బీజేపీ రామకృష్ణ, రామాంజనేయులు, హనుమంతు, హరీష్ జనసేన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### తుమ్మలకుంటలో వృథా ట్యాంక్
# వినియోగంలోకి..

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని తుమ్మలకుంట గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి టిడిపి నాయకులు చర్యలు చేపట్టారు. నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య చొరవతో అంబేద్కర్ కాలనీలో వృథాగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకురావడానికి పైపుల అమరిక పనులు ప్రారంభమయ్యాయి. తుమ్మల కుంట డీలర్ రాజు దగ్గరుండి పనులను పర్యవేక్షించగా, త్వరితగతిన పూర్తి చేయాలని చేయించారు. పనులు పూర్తయితే కాలనీవాసులకు సమృద్ధిగా తాగునీరు అందనున్నదని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## మేలు జాతి పెయ్య దూడల ప్రదర్శన



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని నీలారెడ్డిపల్లి గ్రామం లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేలు జాతి పెయ్య దూడల ప్రదర్శన జరుపు తున్నట్లు పశు సంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఆరోగ్యకరమైన పెయ్యదూడలను న్యాయ నిర్ణేతలు గుర్తించి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వనున్నారు. అలాగే ప్రదర్శన పాల్గొన్న రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడును. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వలన పెయ్యదూడలు త్వరగా ఎదకు వచ్చి మేలు జాతి పాడి పశువులుగా ఎదిగే అవకాశం ఉంటుంది. ఈ యాజమాన్య పద్ధతుల పైన రైతులకు అవగాహన కల్పించి భవిష్యత్తులో అధిక పాల దిగుబడి సాధించే విధంగా అలాగే ఎదకు వచ్చిన పశువుల్లో లింగ నిర్ధారిత వీర్యం ద్వారా వీర్య దానం చేయించి కేవలం పెయ్యి దూడలు పుట్టే విధంగా వచ్చిన సాంకేతికతను రైతులు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, డా. ప్రేమ్ చంద్, ఉప సంచాలకులు డా.రమేష్ రెడ్డి, డా.వెంకటేష్, పాల్గొంటారని ఆయన తెలిపారు.

# బైపాస్ సర్జరీ శాశ్వత పరిష్కారం కాదు

### – కొత్త బ్లాకేజీలపై అప్రమత్తత అవసరం: మెడికవర్ వైద్యుల కీలక సూచనలు

**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 18:**

**(బైపాస్ సర్జరీ) చేయించుకున్న తర్వాత గుండె సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని భావించడం ప్రమాదకరమని, కాలక్రమేణా కొత్త బ్లాకేజీలు ఏర్పడే అవకాశం ఉన్నందున నిరంతర వైద్య పర్యవేక్షణ తప్పనిసరి అని మెడికవర్ హాస్పిటల్స్ గుండె నిపుణులు వెల్లడించారు. తాజాగా అనంతపురం జిల్లాకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడికి 17 ఏళ్ల తర్వాత మళ్లీ గుండె రక్తనాళాల్లో తీవ్రమైన బ్లాకేజీలు ఏర్పడిన కేసును విజయవంతంగా చికిత్స చేసిన సందర్భంగా ఈ వివరాలు తెలియజేశారు.**

2008లో ట్రిపుల్ వెసెల్ బైపాస్ సర్జరీ చేయించుకున్న రోగి ఇటీవల తీవ్రమైన ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో మెడికవర్ హాస్పిటల్స్‌లో చేరారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచులకుంటి – చీఫ్ ఆఫ్ కార్డియాలజీ, డైరెక్టర్ స్ట్రక్చరల్ హార్ట్ & అడ్వాన్స్‌డ్ కరోనరీ ఇంటర్వెన్షన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంజియోగ్రామ్ పరీక్షల్లో గతంలో అమర్చిన గ్రాఫ్ట్‌లలో తీవ్రమైన బ్లాకేజీలు ఉన్నట్లు గుర్తించారు. అత్యాధునిక సాంకేతికత సహాయంతో రెండు స్టెంట్లను విజయవంతంగా అమర్చారు. ప్రస్తుతం రోగి కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచులకుంటి మాట్లాడుతూ: "బైపాస్ సర్జరీ అనేది గుండె సమస్యలకు ముగింపు కాదు, ఒక దశలో చికిత్స మాత్రమే. శస్త్రచికిత్స అనంతరం కూడా రోగి జీవనశైలిలో మార్పులు చేయకపోతే, బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ నియంత్రణలో లేకపోతే మళ్లీ బ్లాకేజీలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఛాతీ నొప్పి లేదా శ్వాస ఇబ్బందిని సాధారణ గ్యాస్ సమస్యగా తీసుకోవడం తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా ఫాలో-అప్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా మాత్రమే గుండెను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు." అని తెలిపారు.



**క్రమం తప్పని వైద్య పరీక్షలు**

బైపాస్ సర్జరీ తర్వాత ప్రతి సంవత్సరం గుండె చెకప్ చేయించుకోవాలి. వైద్యుల సూచన మేరకు 5 ఏళ్లకు ఒకసారి యాంజియోగ్రామ్ చేయించుకోవడం మంచిది. ఈసీజీ, ఈకో, టీఎమ్‌టీ వంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదు. రక్తపోటు 120/80కు దగ్గరగా ఉంచుకోవాలి. షుగర్ ఉన్నవారు హెచ్ బీ ఏ 1 సి స్థాయిని నియంత్రణలో ఉంచాలి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడం అత్యంత ముఖ్యం. రక్తం పల్చబడే మందులు వైద్యుల సలహా లేకుండా ఆపకూడదు. మందులు మానేయడం వల్ల స్టెంట్ లేదా గ్రాఫ్ట్‌లో మళ్లీ గడ్డకట్టే ప్రమాదం ఉంటుంది.తక్కువ నూనె, తక్కువ ఉప్పు, తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, గింజలు ఎక్కువగా తీసుకోవాలి. రెడ్ మీట్, వేయించిన పదార్థాలు తగ్గించాలి. రోజుకు కనీసం 30 నిమిషాలు నడక లేదా తేలికపాటి వ్యాయామం చేయాలి. అధిక బరువు గుండెపై ఒత్తిడిని పెంచుతుంది. ధూమపానం పూర్తిగా మానేయాలి.మద్యం సేవించడం తగ్గించాలి లేదా పూర్తిగా నివారించాలి.

**నిర్లక్ష్యం చేయకూడని లక్షణాలు:**

ఛాతీలో ఒత్తిడి లేదా నొప్పి, మెడ, భుజం, ఎడమ చేతికి నొప్పి వ్యాపించడం స్వల్ప శ్రమకే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణ అలసట అకస్మాత్తుగా చెమటలు పట్టడం, "బైపాస్ సర్జరీ ఒక కొత్త ఆరంభం మాత్రమే. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమబద్ధమైన పరీక్షలు మరియు మందుల వినియోగం ద్వారానే గుండెను దీర్ఘకాలం రక్షించుకోవచ్చు." మెడికవర్ హాస్పిటల్స్ అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన గుండె నిపుణుల బృందంతో క్లిష్టమైన గుండె సమస్యలకు సమర్థవంతమైన చికిత్సను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోంది.

### క్షయవ్యాధి రోగులకు
# పోషకాహార కిట్ల పంపిణీ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టి.బి. ముక్త్ భారత్ అభియాన్--నిక్షయ పోషణ యోజన పథకాలలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.తనకల్లు డివిజన్ టి.బి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కిట్లను లబ్ధిదారులకు అందజేశారు.సంగ్యా, ఏజింపి ప్రథం కంపెనీల సహకారంతో శనగలు, కంది బేళ్లు, పెసర బేళ్లు, వేరుశనగ విత్తనాలు తదితర పౌష్టికాహార పదార్థాలతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ధర్మ రాజు మాట్లాడుతూ, క్షయవ్యాధి నిర్మూలనలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మందులతో పాటు సరైన ఆహారం తీసుకోవడం ద్వారా రోగులు త్వరగా కోలుకునే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. తనకల్లు యూనిట్ పరిధిలో మొత్తం 84 మంది టి.బి. రోగులకు ఈ కిట్లు అందజేస్తున్నామని వెల్లడించారు.ప్రభుత్వం ఉచిత వైద్య చికిత్స తో పాటు పోషణ భత్యం, నిరంతర పర్యవేక్షణ, స్క్రీనింగ్ శిబిరాలు, అవగాహన



కార్యక్రమం ద్వారా క్షయవ్యాధి నిర్మూలనకు కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రజలు భయపడకుండా పరీక్షలు చేయించుకుని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా క్షయవ్యాధి రహిత భారతం లక్ష్యంగా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయని, ప్రజల సహకారమే విజయానికి మూలమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ నాయక్, టీబీ యూనిట్ సూపర్వైజర్లు అక్కయ్యమ్మ, తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ,రమణమ్మ, పీజీ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, నారాయణస్వామి, దామోదర తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు కూటమి ప్రభుత్వం అండ

### -రజక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ - శుద్ధి యంత్రాలు పంపిణీ



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఏటి గంగమ్మ ఆవరణంలో మండల వ్యాప్తంగా ఉన్న రజక సోదరులకు బట్టలు ఉతకడం కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రజక కుటుంబాలకు 167 వాషింగ్ మిషన్లు మంజూరయ్యాయి. వీటిని టిడిపి నాయకులు పంపిణీ చేశారు. అనంతరం రజక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రజకులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం రజక సోదరులు మాట్లాడుతూ తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అలాగే ధోబీ ఘాట్ లు నిర్మించాలని, రజకుల పై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మేడా శంకర్, కో- కన్వీనర్ వీర భార్గవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొమ్మెర క్రిష్ణ, రాజా రెడ్డి, లగిడి జయ చంద్ర, రామ్మోహన్, రాజశేఖర్, సాంబ సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య రజక సంఘం మండల అధ్యక్షుడు జీవీ రమణ, నారాయణ, మండల ఉపాధ్యక్షుడు రవి, వెంకటేష్, వెంగముని, శంకర, రాము,రాంప్రసాద్, చిన్నప్ప, వెంకటరామయ్య, శివమ్మ, ఓబులమ్మ, వెంకట లక్ష్మమ్మ, వసుంధర, బేబీ, సుభద్ర, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బియ్యం బస్తాలు వితరణ

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని మల్లయ్యగారిపల్లి నందు భగవాన్ శ్రీ అవతార్ మెహర్ బాబా 136వ జయంతి వేడుకకు పట్టణంలోని సిమ్స్ హాస్పిటల్ ఎండి బాదల్ నిసార్ యాసిన్ ఖాన్ వెయ్యి మంది భక్తులకు భోజన సౌకర్యార్థం బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు బాధ్యతగా భావిస్తానని, రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. మల్లయ్య గారి పల్లి చెందిన గ్రామస్తులు నిసార్ యాసీన్ ఖాన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లయ్యగారిపల్లి గ్రామస్తులు, సిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్ల అరెస్టు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి గ్రామ సరిహద్దులో బుధవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ సుమతి సిబ్బంది తో మెరుపు దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడుల్లో భాగంగా పేకాట ఆడుతున్న 8 మందిజూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్నటు వంటి రూ.64,340 నగదు, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుమతి తెలిపారు. ఈ దాడుల్లో రామ్మోహన్, శ్రీనివాసులు, భాస్కర్ రాజు,మౌలా, బాషా,రవుఫ్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజమే లక్ష్యం

### బత్తలపల్లి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా అమలు అవుతున్న 'టిబి ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బత్తలపల్లి మండలంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు బుధవారం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, జిల్లా క్షయ వ్యాధి విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. బత్తలపల్లి మండల పరిధిలో ప్రస్తుతం 14 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం ద్వారా ఉచిత వైద్య సేవలు, మందులు పొందుతున్నారని తెలిపారు. క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలంటే క్రమం తప్పకుండా మందులు వాడటంతో పాటు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. రోగుల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఫుడ్ బాస్కెట్లను అందజేస్తోందని, వీటిలో కిలో చొప్పున వేరుశనగ విత్తనాలు, కంది బేడలు, మినపప్పు మరియు శనగలను పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ పోషక పదార్థాలను వినియోగించుకోవడం ద్వారా వ్యాధి తగ్గుముఖం పట్టి రోగులు త్వరగా ఆరోగ్యవంతులు అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్లు అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, ఫార్మసిస్ట్ సరస్వతి, జిల్లా టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎరికలప్ప మరియు బాషా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులందరూ ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేసుకోవాలి..

### – మండల వ్యవసాయ అధికారి లక్ష్మానాయక్

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** రైతులందరూ ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని గొట్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రైతులు సాగు చేసిన పంటలకు పంట నమోదు ఈ కేవైసీ చేయించుకొనవలెను అని తెలిపారు.,రైతు సేవా కేంద్ర సిబ్బంది గొట్లూరు చెరువు కింద సాగు చేసిన వరి పంట పొలాలు పరిశీలించడం జరిగింది . వరి పంటలో జంకు లోపం వలన ఆకులు ఎర్రగా మారడం గమనించడం జరిగింది అని, అలాగే ఆకు ముడత, పచ్చ పురుగు ఉధృతి గమనించడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం వరి పంట పిలక ఆ దశలో ఉన్నది అని, జింకులోప నివారనకు రెండు గ్రాములు జింకు సల్ఫేట్ లీటర్ లీటరు నీటిలో కలిపి మూడు రోజుల వ్యవధిలో రెండు మూడుసార్లు




పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగిందన్నారు. అలాగే పచ్చ పురుగు నివారణకు రెండు ఎంఎల్ ప్రొఫినోఫోస్ లీడర్ నీటికి కలుపుకొని ఎకరాకు 200 లీటర్ల ద్రావణం తయారుచేసుకొని పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ పథకాలకు ఏపీఎస్ఆర్ తప్పనిసరి అని, రైతు వివరాలు ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ఈ రబి సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు అందరూ పంట నమోదు చేసుకొని ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది ఆశాజ్యోతి, నాగార్జున పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం లో జరిగిన పనులపై 2024–25సంవత్సరానికి సోషల్ ఆడిట్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులతో సామాజిక తనిఖీ, సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన. ఈ సమావేశం లో ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 13 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామాలలో లబ్ధిదా రుల ఇంటికి వెళ్లి ఆడిట్ చేయడం జరుగుతుందని సంబంధిత అన్ని శాఖల అధికారులు సోషల్ ఆడిట్ సిబ్బందికి సహక రించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి అధికారులు ఈసీ సుబ్బారెడ్డి, టీఏ, ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## ఇప్పేరు గ్రామంలో పొలం పిలుస్తోంది..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..



**కూడేరు మేజర్ న్యూస్ :** స్థానికమండల కేంద్రంలోని ఇప్పేరు గ్రామ రెవిన్యూ పంచాయతీ పరిధిలోని రెవెన్యూ గ్రామం యందు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శుభకర ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల పొలాలను సందర్శించి, పంటల ప్రస్తుత స్థితిని పరిశీలించి, రైతులతో ప్రత్యక్షంగా చర్చించి అవసరమైన సాంకేతిక సూచనలు అందజేయడం జరిగింది. పంటల సాగులో సమయానికి కలుపు నియంత్రణ,పోషక నిర్వహణ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట సంరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే అంతరంగంగా గ్రామం లో వర్షాధారిత ప్రాంత అభివృద్ధి కార్యక్రమంరైన్ఫడ్ ఏరియా డెవలప్మెంట్ ప్రోగ్రాముకింద రైతులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వర్షాధారిత పరిస్థితుల్లో పాటించాల్సిన సాగు పద్ధతులు,తేమ సంరక్షణ చర్యలు, సమతుల్య ఎరువుల వినియోగం మరియు పంటల దిగుబడి పెంపుపై రైతులకు వివరించడం జరిగింది.

## భారీగా అక్రమ మట్టి తరలింపు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలో నాగిరెడ్డి చెరువులో భారీగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు చెరువులో మట్టిని గుర్తు తెలియని వ్యక్తులు ఇష్టారాజ్యంగా జె సి బి లు మరియు డాక్టర్లు టిప్పర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేస్తే తమకేమి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని అక్రమ మట్టి తరలింపు ని నియంత్రించాల్సిన అధికారులే ఇలా వివరిస్తే ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మట్టి తరలించడమే కాకుండా చెరువుని కొంతమంది ఆక్రమించుకొని అందులో బోర్లు వేసుకొని సొంత పొలానికి తీసుకు వెళుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించే వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు వాపోతున్నారు.

## కొంకల్లు గ్రామ పంచాయతీలో భూ- రీసర్వే రైతులకు అవగాహన సదస్సు




**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కొంకల్ గ్రామపంచాయతీ నందు భూ – రీసర్వే ర్యాలీ నిర్వహించి భూ – రీసర్వే ఈ కార్యక్రమంలో గుడిబండ తహసిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు భూ వివాదాల భూ సమస్యల వంటి భూ రీసర్వే ద్వారా పరిష్కారానికి ఉపయోగపడుతుంది రైతులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీధర్ డిప్యూటీ తహసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి వీఆర్వో తిప్పేస్వామి వీఆర్వోలు సర్వే అధికారులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.. ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభా వ్యవహారాలను ప్రత్యక్షంగా వీక్షించడానికి వచ్చిన అనంతపురం అఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అసెంబ్లీ ప్రాంగణంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. భావి భారత పౌరులైన విద్యార్థులకు చట్టసభల పనితీరు, ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి, చట్టాల రూపకల్పన ప్రక్రియ ఏ విధంగా ఉంటుందనే అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఈ పర్యటన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.